RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 228 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 22, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఎప్పుడో చేసిన ఆరోపణలకు ఇప్పుడా జవాబు

ట్రీట్‌మెంట్ చేసుకున్నాక చెబుతున్న మాటలవి

కెటీఆర్ సవాళ్లపై మండిపడ్డ బండి



హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు): మంత్రి కేటీఆర్ విమర్శలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. డ్రగ్స్‌పై తాను సవాల్ చేసినప్పుడు స్పందించ కుండా..ఇప్పుడా మాట్లాడేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లి కేటీఆర్ ట్రీట్మెంట్ మిగతా... 2లో



## నగర సమస్యలపై కిషన్ రెడ్డి ఆరా

- అడిక్‌మెట్ టెంపుల్ నుంచి పాదయాత్ర
- అభివృద్ధిలో సికింద్రాబాద్, ఓల్డ్‌సిటీ వెనకబడ్డాయని ఆరోపణ

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు): రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి అంటే హైటెక్ సిటీ వైపే చూపిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కానీ ఓల్డ్ సిటీ, సికింద్రాబాద్‌తో పాటు..పలు డివిజన్లలోని ప్రజల సమస్యలను మాత్రం మిగతా... 2లో

## ఏసు దయతోనే కరోనా తగ్గింది

- క్రిస్మస్ వేడుకల్లో డిహెచ్ శ్రీనివాసరావు



భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్21(ప్రజామంటలు): ఏసుక్రీస్తు దయతోనే దేశంలో కరోనా కేసులు తగ్గాయని వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవం వల్లే దేశం అభివృద్ధి చెందిందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డీహెచ్ శ్రీనివాసరావు...ఈ వ్యాఖ్యలు చేశారు. మానవ మనుగడకు క్రైస్తవ మతమే అభివృద్దిని నేర్పిందన్నారు. ప్రపంచంలో అభివృద్ధి మిగతా... 2లో



## స్టాఫ్ నర్సుల నియామకానికి కసరత్తు

- కొత్తగా 4,661 ఉద్యోగాల భర్తీకి ఛాన్స్

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు): స్టాఫ్ నర్సుల నియామక పక్రియపై త్వరలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామక పక్రియ ముగియ డంతో.. కొత్తగా 4,661 స్టాఫ్ నర్సుల నియమక ప్రకటనను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈనెల 31లోగా ప్రక టన వెలువడే అవకాశం ఉంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియా మక సంస్థ ద్వారా.. ఇప్పుటివరకూ వైద్యుల నియామక పక్రియను మాత్రమే నిర్వహించారు. వైద్యుల నియామకాల్లో అర్హత పరీక్ష నిర్వహించలేదు. వారి అర్హత మార్కులను, వెయిటేజీని ప్రాతిపదికగా తీసుకున్నారు. అయితే నర్సుల పోస్టుల భర్తీకి మాత్రం అర్హత పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకు మిగతా... 2లో

## విషాదంగా మారిన విజ్ఞానయాత్ర

### బస్సు బోల్తాపడి 15 మంది విద్యార్థుల మృతి



ఇంఫాల్,డిసెంబర్21(ప్రజామంటలు): విజ్ఞాన యాత్ర విషాదయాత్రగా మారింది. దీనికోసం 36 మంది విద్యార్థులతో బయలుదేరిన బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 15 మంది మరణించగా, పల వురికి తీవ్రగాయాలైనట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. మణిపూర్‌లోని మిగతా... 2లో



## ప్రపంచానికి మరోమారు కరోనా సవాళ్లు

### చైనాలో పెరుగుతున్న కేసులతో భారత్ అప్రమత్తం

### ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు

బీజింగ్,డిసెంబర్21(ప్రజామంటలు): చైనాలో కరోనా విలయం ప్రపంచానికి మరోమారు సవాల్ విసిరేలా ఉంది. జీరో కొవిడ్‌పాలసీ ఎత్తేశాక వైరస్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మరణాలూ పెద్ద సంఖ్యలోనే నమోదవుతున్నా.. ప్రభుత్వం అధికారికంగా వెల్లడించడంలేదు. మరణాలను పట్టించుకోవడం లేదు. అలాగే మరణాలను ప్రపంచానికి తెలియనివ్వడం లేదు. చైనా సహా పలు దేశాల్లో కొవిడ్ ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ప్రస్తుతం నమోదవుతున్న కేసులకు సంబంధించి ప్రతిరోజూ జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలకు ఇన్సాకాగ్ ల్యాబ్‌లకు నమూనాలను పంపాలని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. చైనా సహా.. జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్‌లో కేసుల సంఖ్య పెరుగుతోందని.. ప్రపంచవ్యాప్తంగా వారానికి 35 లక్షల కేసులు పెరుగుతున్నాయని ఆ లేఖల్లో గుర్తుచేశారు. అటు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఈ అంశంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. చైనాలో ఇప్పటికే ఆస్పత్రులు, బెడ్స్ ఫుల్ అయ్యాయి. బెడ్స్ ఖాళీలేక డాక్టర్లు ఎమర్జెన్సీ వార్డుల్లో ఒక్కో బెడ్‌పై ఇద్దరిని, బెడ్స్ మధ్య నేలపైన రోగులను పడుకోబెట్టి చికిత్స చేస్తున్నారు. అంత్యక్రియల కోసం బీజింగ్‌లో ఒక్క క్రిమటోరియానికే రోజుకు 200 మృతదేహాలను తీసుకొస్తున్నారని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. మరోవైపు కరోనా పూర్తిగా అంతం కాలేదని కొత్త వేరియంట్‌లు వస్తున్నాయని గతంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక చేసింది.అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యసంస్థ కూడా హెచ్చరించింది. కరోనాతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని కేంద్రకార్యదర్శి రాజేశ్ భూషణ్ చేసిన హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే రాబోయే మిగతా... 2లో

## కరోనా వ్యాప్తిపై కేంద్రం అప్రమత్తం

- ఉన్నతస్థాయి అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి మాండవీయ
- రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా మాస్కు ధరించాలని సూచన
- వారానికోమారు ఇక సమీక్ష జరపనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్21(ప్రజామంటలు): కరోనా ఫోర్త్‌వేవ్ హెచ్చ రికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు మాస్క్‌లు ధరించాలని తాజాగా కేంద్రం ఆదేశించింది. దేశంలో కరోనా పరిస్థితిని పర్యవేక్షించేందుకు వారాని కొకసారి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. చైనా, జపాన్, అమెరికా సహా పలు దేశాల్లో కేసులు విజృంభిస్తున్న క్రమంలో కేంద్రం పరిస్థితిని సమీక్షించింది. దీంతో మహమ్మారి పరిస్థితులపై అంచనా వేసేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్‌తో మిగతా... 2లో



## 26న శ్రీశైలం రానున్న రాష్ట్రపతి ముర్ము

- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

శ్రీశైలం,డిసెంబర్21(ప్రజామంటలు): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 26న శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించ నున్నారు. భ్రమరాంబ మల్లి కార్జున స్వామివారలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా 'ప్రసాద్' స్కీమ్‌లో మిగతా... 2లో



## ఈ యేడాదికొంత ప్రశాంతంగానే ముగుస్తోంది

- సైబర్ క్రైమ్ కేసులు మాత్రం పెరిగాయి
- మహిళలపై అత్యాచార కేసుల్లోనూ పెరుగుదల
- వార్షిక నివేదికను వివరించిన కమిషనర్ సివి ఆనంద్

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు): 2022 సంవత్సరం చాలా ప్రశాంతంగా ముగుస్తుందని నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ చెప్పారు. అయితే సైబర్ క్రైమ్ కేసులు మాత్రం పెరిగాయని అన్నారు. 2022లో మొత్తం 22,060 కేసులు నమోదయ్యాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఇయర్ ఎండింగ్ క్రైమ్‌పై మిగతా... 2లో




## ఒబెరాయ్ హోటల్‌లో కవిత మీటింగ్‌ల మతలబు ఏమిటో..?

కేజ్రీవాల్,మాన్, కెసిఆర్‌లకు లిక్కర్ స్కామ్‌లలో వాటాలు

ఆరోపణల నుంచి తప్పించుకునేందుకే బిఆర్ఎస్: తరుణ్ చుగ్

న్యూఢిల్లీ,డిసెంబర్21(ప్రజామంటలు): తెలంగాణలో మొదలైన కల్వకుంట్ల కుటుంబం దోపిడీ, ఇప్పుడు దేశ రాజధానికి చేరిందని తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ విమర్శించారు. రాబోయే రోజులలో మరిన్ని నిజాలు మిగతా... 2లో

## ప్రజానాడి






## పేద గర్భిణులకు పౌష్టికాహారం

- కామారెడ్డి నుంచి ప్రారంభించిన మంత్రి హరీష్ రావు
- తల్లి మనసుతో ఆలోచించి ప్రారంభించామన్న మంత్రి

### అందుబాటులోకి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్

కామారెడ్డి,డిసెంబర్21(ప్రజామంటలు): తెలంగాణలో మరో పథకం ప్రవేశ పెట్టారు. గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. తల్లి మనసుతో ఆలోచించి పౌష్టికాహార కిట్‌ను ఇస్తున్నామని మంత్రి హరీశ్ రావు అన్నారు. గర్భిణులు రక్తహీనతతో మిగతా... 2లో

## జోడోయాత్రలో కరోనా నిబంధనలు పాటించాలి

- మరోమారు కరోనా కేసులతో ఆందోళన
- రాహుల్ గాంధీకి లేఖ రాసిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,డిసెంబర్21(ప్రజామంటలు): కరోనా వైరస్ వ్యాప్తి గత కొన్ని రోజులుగా మన దేశంలో అదుపులోనే ఉంది. ఇదే సమయంలో చైనా తదితర దేశాల్లో మరోసారి విజృంభిస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా మరోసారి కరోనా పడగవిప్పే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' ద్వారా మన దేశంలోనూ మరోసారి కొవిడ్ పంజా విసురుతుందన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో భారత్ జోడో యాత్ర కారణంగా తమ రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తూ.. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు ఎంపీలు డిసెంబర్ 20వ తేదీన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు లేఖ రాశారు. ఇటీవల యాత్రలో పాల్గొన్న



హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వేందర్ కరోనా బారిన పడినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో కొవిడ్ నిబంధనలు పాటించేలా చూడాలని, మాస్కులు, శానిటైజర్లు ఉపయోగించాలని, వ్యాక్సిన్ వేసుకున్నవారినే యాత్రకు అనుమతించాలని కోరారు. మిగతా... 2లో

## నగర సమస్యలపై
# కిషన్ రెడ్డి ఆరా

(మొదటి పేజీ తరువాయి)
గాలికొదిలేసిందని మండిపడ్డారు. బస్తీల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. రోడ్లు సరిగా లేక, మురుగునీరు పారుతూ జనం అవస్థలు పడుతున్నారని చెప్పారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్ నుండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్రను నిర్వహించారు. డివిజన్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని



ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే తాను పాదయాత్ర చేస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అంతకుముందు హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్ నగర్, మల్లేపల్లి డివిజన్లలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆఫీస్ నగర్ డివిజన్ పరిధిలోని దాయిబాగ్‌లో వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్?లో నెలకొన్న సమస్యలపై అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. డివిజన్?లో స్ట్రీట్ లైట్లు, గుంతలకు సంబంధించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హైదరాబాద్?లో మజ్లీస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న బస్తీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీని మాత్రమే అభివృద్ధి చేస్తుందన్నారు. బస్తీలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధిలైట్లకు నిధులు కేటాయించని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే హైదరాబాద్లో బస్తీలు అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏసు దయతోనే కరోనా తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)
చెందడానికి క్రైస్తవులే కారణమన్నారు. కరోనా నుంచి పూర్తిగా విముక్తి చెందామని, మంచిని ఆచరించాలని.. దానిని అందరూ ముందుకు తీసుకుపోవాలని సూచించారు. 'భూమి మీద నడియాడిన నేల ఉందంటే అది ఏసుక్రీస్తు మాత్రమే. దీనిని అందరూ అర్థం చేసుకోవాలి. గ్రాఫిక్స్ లేక ఇంకో రూపంలో చూడలేదు. పూర్వీకులు చూశారు. వారు ఇచ్చిన సందేశాన్ని మన వరకు చేరవేస్తున్నారు. భావితరాలకు క్రీస్తు సందేశాన్ని చేరవేయాలి. మంచి ఎక్కడైనా చెప్పాల్సి ఉంటుంది' అని డీహెచ్ అన్నారు.

## 26న శ్రీశైలం రానున్న
# రాష్ట్రపతి ముర్ము

(మొదటి పేజీ తరువాయి)
భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో దేవస్థానం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ



మేరకు మంగళవారం దేవస్థానం ఈవో లవన్న పర్యాటక శాఖ, దేవస్థాన అధికారులతో కలిసి క్షేత్ర పరిధిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ప్రాగణం, హేమరెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలో నిర్మించిన యాంపీ థియేటర్, హఠకేశ్వరం, శిఖరేశ్వరం వద్ద యాత్రికుల సౌకర్య కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పనుల్లో అలసత్వం చూపకుండా ఈ నెల 24వ తేదీ వరకు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. ఈవో వెంట ఈఈ రామకృష్ణ, పర్యాటక శాఖ ఏఈ ఈశ్వరయ్య, దేవస్థాన డీఈ నర్సింహారెడ్డి, చంద్రశేఖరశాస్త్రి, నారాయణరావు, రంగ ప్రసాద్, రాజారావు, సీతారమేశ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సుల నియామకానికి కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)
అభ్యర్థులు సన్నద్ధమవడానికి వీలుగా కనీసం రెండు నెలల గడువు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బహుళ ఐచ్ఛిక సమాధానాల రూపంలో ప్రశ్నపత్రం రూపకల్పనకు ప్రత్యేకంగా నిపుణుల కమిటీని నియమించనున్నారు. పరీక్ష నిర్వహణ, మూల్యాంకన బాధ్యతలను స్వతంత్ర సంస్థకు అప్పగించాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది. వీరు ఫలితాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక సంస్థకు అందజేస్తారు. ఆ ఫలితాలకు వెయిటేజీ మార్కులను జోడించి, తుది అర్హుల జాబితాను ఆ సంస్థ ప్రకటిస్తుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల మూల్యాంకనం, ఫలితాల వెల్లడికి ఎలాంటి నిబంధనలు అనుసరిస్తుందో.. అదే విధానాన్ని స్టాఫ్‌నర్సుల నియామకాల్లోనూ అనుసరించాలని వైద్యశాఖ... రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక సంస్థను ఆదేశించింది. ఇప్పటికే ప్రభుత్వ వైద్యంలో ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన స్టాఫ్‌నర్సులుగా పనిచేస్తున్నా, గతంలో పనిచేసినా.. వారిక అదనపు మార్కులు ఉండనున్నాయి. స్టాఫ్‌నర్సు అర్హత పరీక్షలో పొందిన మార్కుల శాతం ఆధారంగా.. గరిష్ఠంగా 80 పాయింట్లు ఇవ్వనున్నారు. మిగిలిన 20 పాయింట్లను ప్రభుత్వ వైద్యంలో ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిగా పనిచేసిన వారికి వెయిటేజీగా కేటాయిస్తారు. ఈ కేటగిరీ అభ్యర్థులు ఒప్పంద, పొరుగు సేవల అనుభవ ధ్రువపత్రం కోసం సంబంధిత ఉన్నతాధికారికి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఆ ధ్రువపత్రాన్ని అభ్యర్థులు ఇతర సర్టిఫికెట్లతో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో అందించిన సేవలకు 6 నెలలకు 2.5 పాయింట్ల చొప్పున, గిరిజనేతర ప్రాంతాల్లో అందించిన సేవలకు 6 నెలలకు 2 పాయింట్ల చొప్పున వెయిటేజీ ఇస్తారు. ఇక్కడ 6 నెలలు పూర్తయితేనే వెయిటేజీకి అర్హులుగా పరిగణిస్తారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అనుభవ ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తున్నప్పుడు ఈఎస్ఐ, ఈపీఎఫ్, హాజరు రిజిస్టర్ల కాపీలను జతపరచాలి. వీరు ఆసుపత్రుల బాధ్యుల నుంచి అనుభవ ధ్రువీకరణను పొందాల్సి ఉంటుంది. పోస్టులకు దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులందరూ తప్పక తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ మండలిలో తమ అర్హత ధ్రువపత్రాలను నమోదు చేసుకోవాలి.

# ఈ యేడాదికొంత ప్రశాంతంగానే ముగుస్తోంది

(మొదటి పేజీ తరువాయి)
సమీక్ష నిర్వహించిన సీవీ ఆనంద్...ఈ ఏడాది 273 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని.., ఈ కేసుల్లో 1082 నిందితులను అరెస్టు చేశామన్నారు. వీరిలో 13 మంది విదేశీయులున్నారని చెప్పారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా గతేడాది 910 మందిని, 2022 లో 791 మందిని రెస్క్యూ చేశామని తెలిపారు. అందులో 74 మంది గర్ల్స్, 717 బాలురు ఉన్నారని చెప్పారు. 2022లో 2249 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 226 కేసులు ఛేదించామన్నారు. హ్యాకింగ్ 92 కేసులు నమోదు కాగా, 8 కేసులను ఛేదించామని తెలిపారు.క్రెడిట్/ డెబిట్ కార్డ్ కార్డులకు సంబంధించి 386 కేసులు నమోదు కాగా... వీటిలో 35 కేసులు ఛేదించామని సీవీ ఆనంద్ చెప్పారు. ఆన్ లైన్ మోసాల్లో భాగంగా 97 కేసులు నమోదైతే, 7 కేసులు పరిష్కరించామన్నారు. ఆన్ లైన్ కమ్యూనల్ పోస్టులకు సంబంధించి 68 కేసులు నమోదు చేసి, 4 కేసులు సాల్వ్ చేశామని చెప్పారు. నైజీరియన్ మోసాలు 41 కేసులు నమోదు చేయగా, 6 కేసులను ఛేదించామన్నారు. 11 మ్యాట్రిమోని కేసుల్లో 5 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ ఏడాది టాస్క్ ఫోర్స్ వింగ్ 1703 కేసులు నమోదు చేయగా.. 3187 మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. 2021 లో 2766, 2022లో 2292 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించిందన్నారు. వాటిల్లో 137 కేసులపై ఎఫ్ఐఆర్ ల్గు÷ల్ చేయగా.. 427 కేసులు నమోదయ్యాయన్నారు. ఉస్సేన్ సాగర్ లో ఆత్మహత్యాయత్నం చేసిన 235 మందిని ట్యాంక్ బండ్ లేక్ పోలీసులు కాపాడారని సీవీ ఆనంద్ తెలిపారు. మహిళలపై జరిగిన నేరాల్లో భాగంగా ఈ ఏడాది 2524 కేసులు నమోదయ్యాయని సీవీ ఆనంద్ తెలిపారు. వీటిలో 296 రేప్ కేసులు, 126 కిడ్నాప్ కేసులు, 1418 మహిళలపై వేధింపుల కేసులున్నాయన్నారు. ఈ ఏడాది కొత్తగా 91 మందిపై రౌడీ షీట్ పెట్టామని సీపీ తెలిపారు. ఆస్తుల దొంగతనం కేసుల్లో రూ.25 కోట్ల ప్రాపర్టీ చోరీ కాగా... 62శాతం రికవరీ చేశామన్నారు. ఆర్థిక నేరాల కింద 949 కేసులు నమోదు కాగా... రూ.15 వందల కోట్లకు పైగా డబ్బును నేరగాళ్లు కొల్లగొట్టారని చెప్పారు. వివిధ కేసుల్లో 21 మందికి జీవితఖైదు పడేలా చేశామని సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఈ ఏడాది 63 మర్డర్ కేసులు నమోదయ్యాయన్నారు. అటు చీటింగ్ కేసులు భారీగా పెరిగాయని...ఇప్పటి వరకు 4297 కేసులు నమోదయ్యాయన్నారు. 456 గేమింగ్ కేసుల నమోదుతో పాటు 70 శాతం కన్విక్షన్ రేటు నమోదైందని చెప్పారు. 113 అట్రాసిటీ కేసుల్గు÷ల్ అయ్యాయని స్పష్టం చేశారు. ఈ ఏడాది 24 మందికి పైగా కొత్తగా పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు. డయల్ 100 కి 2 లక్షల 33 వేల కాల్స్ వచ్చాయన్న సీపీ... ఈ ఏడాది కొత్తగా 47 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని సీవీ ఆనంద్ వివరించారు.

## జోడోయాత్రలో కరోనా
# నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)
ఈ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి.. రాహుల్ గాంధీకి లేఖ రాశారు. జోడో యాత్రలో కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో దేశ ప్రయోజనాల దృష్ట్యా యాత్రను కొంతకాలం పాటు వాయిదా వేసుకోవాలని కోరారు. కాగా, రాహుల్ జోడో యాత్ర బుధవారం రాజస్థాన్ నుంచి హరియాణాకు చేరుకుంది. దేశంలో కరోనా వైరస్ మళ్లీ విజృంభించనున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తన భారత్ జోడో యాత్రను నిలిపివేసే విషయాన్ని పరిశీలించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ రాహుల్ గాంధీకి, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు ఈ మేరకు ఒక లేఖ రాశారు. రాజసథాన్‌కు చెందిన ముగ్గురు బిజెపి ఎంపీలు కొవిడ్ తిరిగి విజృంభించనున్నట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో రాహుల్ యాతరపై ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. రాహుల్ యాత్రలో పాల్గొనేవారు తప్పనిసరిగా మాస్కులు ధరించడం, వ్యాక్సినేషన్ తీసుకున్న వారినే యాత్రలో అనుమతించడం తదితర కొవిడ్ నిబంధనలు పాటించేలా చూడాలని ఆ ఎంపీలు కేంద్రాన్ని కోరారు. రాహుల్ యాత్ర బుధవారం హర్యానాలోకి ప్రవేశించింది. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు ఎంపీల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని రాహుల్ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కోరారు.

## ఒబెరాయ్ హోటల్‌లో కవిత మీటింగ్‌ల
# మతలబు ఏమిటో..?

(మొదటి పేజీ తరువాయి)
వెల్లడవుతాయని, వీరందరికీ కఠిన శిక్షలు పడాల్సిందేనని అభిప్రాయపడ్డారు. లిక్కర్ స్కాంకు సంబంధించి ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశాలు జరిపారని ఈడీ చెప్పిందని తరుణ్ చుగ్ అన్నారు. ఈ మీటింగుల వెనక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. సమీర్ మహీంద్రుతో ఆమెకు ఉన్న సంబంధాలేంటో కూడా తెలియాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణం ఛార్జ్ షీట్ లో మరోసారి కవిత పేరు బయట పడిందని గుర్తు చేశారు. అలాగే కేసీఆర్ మౌనం ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. సమీర్ మహీంద్రుతో కలిసి లిక్కర్ స్కాం ద్వారా కవిత దోపిడీ చేశారన్న ఆయన.. ఈ అంశంలో కేసీఆర్ మౌనం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. ఢిల్లీ లిక్కర్స్ స్కామ్ పై దర్యాప్తు తరహాలో తెలంగాణ, పంజాబ్ లిక్కర్ పాలసీ పైనా దర్యాప్తు జరగాలని తరుణ్ చుగ్ డిమాండ్ చేశారు. చార్జి షీట్‌లో కవిత పేరు 48 సార్లు ఈడీ ఎందుకు ప్రస్తావించిందో కేసీఆర్ జవాబు చెప్పాలని ఈ సందర్భంగా నిలదీశారు. కవిత ఎందుకు ఎన్ని ఫోన్లు మార్చారో ప్రజలకు చెప్పాలని కోరారు. మాఫియా తరహాలో ఫోన్లను ధ్వంసం చేశారని, అసలు సమీర్ మహేంద్రుతో కవితకు ఉన్న సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కేసు బోగస్ అయితే కుంభకోణంలో ఉన్న వారంతా కవిత ఇంటికి ఎందుకు వచ్చారంటూ మండిపడ్డారు. అవినీతి ఆరోపణల నుంచి బయట పడేందుకే పార్టీ పేరును బీఆర్ఎస్ గా కేసీఆర్ మార్చుకున్నారని ఆరోపించారు. పంజాబ్ సీఎం భగవంతు మాన్, తెలంగాణ సీఎం కేసీఆర్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అందరూ లిక్కర్ స్కాంలో ఉన్నారని ఆరోపణలు చేశారు. కుటుంబవాదంతో తెలంగాణను దోపిడీ చేసిన కేసీఆర్ ఈ ప్రణాళికలో భాగంగానే అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌మాన్ లను కలిశారన్నారు. పంజాబ్ రైతులకు చెక్కులు ఇవ్వడం ఒక సాకు మాత్రమేనన్న తరుణ్ చుగ్... దాని వెనుక కూడా లిక్కర్ కుంభకోణం ఉందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య పథకాలు కుటుంబ రాజకీయాలు, అహంకారం, అవినీతి పరిపాలన దోచుకున్న డబ్బు బయటపడకుండా ఉండేందుకే టీఆర్ఎస్ పార్టీ పేరు బీఆర్ఎస్‌గా మార్చారని విమర్శించారు.

# పేద గర్భిణులకు పౌష్టికాహారం

(మొదటి పేజీ తరువాయి)
బాధపడకూడదనే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వాల న్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కిట్‌ను కాబోయే తల్లులు మాత్రమే వినియోగించాలని సూచించారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణులకు వీరు కిట్లను అందచేశారు. స్పీకర్ పోచారం, మంత్రి వేముల తదితరులు వీటిని అందచేశారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పేద మహిళల గురించి ఆలోచించి సీఎం కేసీఆర్ ఈ కిట్ రూపొందించాని వెల్లడించారు. తల్లీ, బిడ్డ బాగుండాలని న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామని చెప్పారు. ఇందులో ప్రొటీన్ డైట్ ఉంటుందన్నారు. ప్రతి కిట్ విలువ రూ.2 వేలు ఉంటుందని వెల్లడించారు. ప్రతి గర్భిణికి రెండుసార్లు న్యూట్రిషన్ కిట్ అందిస్తామన్నారు. తల్లీబిడ్డల క్షేమం కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. పౌష్టికాహార కిట్‌తో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో మాతాశిశు మరణాలు బాగా తగ్గాయని చెప్పారు. సీఎం కేసీఆర్ బృహత్తర ప్రణాళికతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించే నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. ప్రతి ఇంటికి నల్లా పెట్టి తాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బాలికల కోసం 551 గురుకులాలు ఏర్పాటు చేశామ న్నారు. పన్నులు వేయడం బీజేపీ పని, పనులు చేయడం బీఆర్ఎస్ పని అని చెప్పారు. కేంద్రానికి విభజన రాజకీయాలని, తమవి న్యూట్రిషన్ పాలిటిక్స్ అని వెల్లడించారు. ప్రొటీన్స్,మినరల్స్, విటమిన్లు అధికంగా ఉండే పోషకాహారం ద్వారా రక్తహీనతను తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ల లక్ష్యం. మొదటి కిట్‌ను 13-27 వారాల మధ్య జరిగే



రెండో ఏఎన్‌సీ సమయంలో, రెండోకిట్‌ను 28-34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఇవ్వనున్నారు. దాదాపు 1.25 లక్షల మంది గర్భిణులకు పథకం ఉపయోగపడనున్నది. తొలివిడుతలో 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కిట్లు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో ఆయననేతలతో మాట్లాడారు.మంథని నుంచి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ పలు సమస్యలను ప్రస్తావించారు. అయితే ముందుగా గర్భిణులను గుర్తించి వారికి కిట్లు అందచేయాలని మంత్రికోరారు. అలాగే పలు జిల్లాల్లో కూడా అధికారులు, ఎమ్మెల్యేలకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

## ప్రపంచానికి మరోమారు
# కరోనా సవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)
రోజుల్లో చైనాలో కరోనా వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. దేశ జనాభాలోని 60శాతం మందికి రాబోయే 3 నెలల్లో కరోనా సోకుతుందని చైనాలో ఆందోళన వ్యక్తం అవుతోంది.వైరస్ మరణాలు కూడా లక్షల్లోకి పెరుగుతాయంటున్నారు. జీరో కొవిడ్ ఆంక్షలు ఎత్తేశాక దేశంలో వైరస్ కేసులు ఆందోళనకర రీతిలో పెరిగిపోతున్నా జిన్ పింగ్ సర్కారు పట్టించుకోవట్లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కేవలం గంటల వ్యవధిలోనే రెట్టింపు కేసులు నమోదు అవుతున్నాయని అంటున్నారు. కరోనాతో చనిపోయిన వాళ్ల సంఖ్యను ప్రభుత్వం తక్కువ చేసి చూపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఒక్క బీజింగ్ లోనే రోజూ వందలాది మంది వైరస్‌తో చనిపోతున్నారని తెలిపారు. చైనా కేంద్రంగా కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రపంచానికీ ముప్పు తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విషాదంగా మారిన
# విజ్ఞానయాత్ర

(మొదటి పేజీ తరువాయి)
నోనీ జిల్లాలో ఖౌపుమ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. నోనీ జిల్లాకు చెందిన థంబాల్ను సెకండరీ స్కూల్ విద్యార్థులు రెండు బస్సుల్లో విజ్ఞాన యాత్రకు వెళ్లారు. మార్గమధ్యంలో లాంగ్‌సాయ్ ప్రాంతంలో విద్యార్థినులు ప్రయాణిస్తోన్న బస్సు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనలో ఐదుగురు మరణించినట్లు మీడియా పేర్కొంటున్నప్పటికీ.. అధికారిక సమాచారం లేదు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని, దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద స్థలంలో సహాయకచర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## కరోనా వ్యాప్తిపై
# కేంద్రం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)
పాటు ఉన్నతాధికారులు, నిపుణులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. కరోనా ఇంకా ముగిసిపోలేదని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిఘాను మరింత పటిష్టం చేయాలని సంబంధిత వర్గాలను ఆదేశించానని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగిన పరీక్షలు నిర్వహిస్తున్నామని కరోనా టాస్క్‌ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తున్న నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. పాల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని ప్రజలకు సూచించారు. అంతర్జాతీయ ప్రయాణానికి సంబంధించిన మార్గదర్శకాల్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు. ఈ సమీక్షా సమావేశం ముఖ్యంగా 6 కీలక అంశాలపై జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ, దేశీయ విమానాశ్రయాల్లో కేసులను నిరోధించే వ్యూహం, విదేశాల నుంచి ప్రయాణించే ప్రయాణీకుల కోసం మార్గదర్శకాలు రూపొందించడం, కరోనా కొత్త వేరియంట్ పై




నిపుణులతో సంప్రదింపులు జరడం వంటివి ఇందులో ఉన్నాయి. రాబోయే కొత్త సంవత్సర వేడుకలకు సంబంధించిన ప్రోటోకాల్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. పొరుగు దేశం చైనాతోపాటు ప్రపంచ దేశాల్లో మళ్లీ కరోనా వైరస్ కేసులు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. రద్దీ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించాలని సూచించింది. ఇకపై దేశంలో కరోనా పరిస్థితులపై చర్చించి చర్యలు తీసుకొనేందుకు ఈ ఉన్నతస్థాయి కమిటీ భేటీ ప్రతివారం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రపంచ దేశాల్లో పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆదేశించారు. కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదు... అప్రమత్తంగా ఉండాలి.. పర్యవేక్షణ మరింత పటిష్టం చేయాలని అధికారుల్ని ఆదేశించాం.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం' అని సమావేశం అనంతరం మాండవీయ ట్వీట్ చేశారు. దేశంలో 28 శాతం మంది మాత్రమే బూస్టర్ డోస్ వేసుకున్నారని, వయోవృద్ధులు బూస్టర్ డోస్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. భారత్ జోడో యాత్రలో పాల్గొన్న చాలా మంది కాంగ్రెస్ నేతలకు కరోనా పాజిటివ్ వచ్చినట్టు ముగ్గురు రాజస్థాన్ ఎంపీలు తనకు లేఖ రాశారని కేంద్ర మంత్రి అన్నారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రికి కోవిడ్ సోకిందని మన్సుఖ్ మాండవీయ తెలిపారు. కేంద్ర ఆరోగ్య మంత్రి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే
పాల్, జాతీయ టీకా సాంకేతిక సలహా బృందం ఛైర్మన్ ఎన్ఎల్ ఆరోరా, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్, ఆరోగ్యశాఖ ఇతర ఉన్నతాధికారులు, ఆరోగ్య, ఆయుష్, ఔషధ, బయోటెక్నాలజీ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఇంటా బయటా రద్దీ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించాలని నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ విజ్ఞప్తి చేశారు. వృద్ధులు లేదా అనారోగ్య సమస్యలున్నవారు సహా అందరూ మాస్కులు ధరించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## ఎప్పుడో చేసిన ఆరోపణలకు ఇప్పుడా జవాబు

(మొదటి పేజీ తరువాయి)
చేయించుకుని వచ్చి.. ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. డ్రగ్స్ కేసుపై దర్యాప్తు చేయకుండా ప్రభుత్వం ఎందుకు ఆపేసిందో సమాధానం చెప్పాలని..దీని వెనక ఎవరున్నారని ప్రశ్నించారు. దమ్ముంటే సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఏం తప్పులేకుంటే డ్రగ్స్ కేసును ఎందుకు ఆపేశారని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి నరనరాన అహంకారం ఉందని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ నేతల భాష చూసి జనం నవ్వుకుంటున్నారని చెప్పారు. వేములవాడ, ధర్మపురికి ఇస్తామన్న డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తీగల గుట్టపల్లి ఆర్వోబీ నిర్లక్ష్యానికి కారణం ఎవరని ప్రశ్నించారు. గంగాధరకు ఆర్వోబీ మంజూరయ్యిందని.. దీని పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసుల్లో తాను ఎవరి పేరు చెప్పలేదన్నారు. కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను తంబాకు తింటున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేసినప్పుడు ఆయన సంస్కారం ఏమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని..ఇది సరైన పద్ధతి కాదన్నారు.



నూకపల్లి సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం గుట్ట పై నుండి అర్బన్ హౌసింగ్ కాలని కెసిఆర్ నగర్ ను వీక్షించారు. వెంట పాల్గొన్న పట్టణ బిఆర్ఎస్ నాయకులు

## అర్హులైన ప్రతి ఒక్కరికి
# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**లక్సెట్టిపేట డిసెంబర్ 21 (ప్రజామంటలు):** కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన ప్రతిఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సీపీఐ రెబ్బెన మండల సహాయ



కార్యదర్శి జగ్గయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం రెబ్బెన ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని, రెబ్బెనలోని పిహెచ్సి హాస్పిటల్ ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలని, పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా, భూ మాఫియాను అరికట్టాలని, ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ (రెబ్బెన) లో ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలపాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం, మండల కోశాధికారి కస్తూరి రవికుమార్, మండల సమితి నాయకులు జాడి సాయి, బాలు నాయక్ పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని కెసిఆర్ నగర్ నూకపల్లి వద్ద 9 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు





శంకుస్థాపన చేసి అనంతరం డంపింగ్ యార్డును, ఎఫ్ఎస్టిపి ప్లాంట్ ను జగిత్యాల పట్టణ మహిళ లు, అధికారులతో కలిసి సందర్శించి తడి, పొడి చెత్త, మరియు మానవ వ్యర్థాలతో ఎరువుల తయారీ విధానంను మహిళలకు వివరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, కమిషనర్ డా. నరేష్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, నాయకులు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళలకు కాణాచి జగిత్యాల జిల్లా
# ప్రముఖ సినీ సహజ నటులు ఎల్బీ శ్రీరాం

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** కళలకు, కళా కారులకు పుట్టినిల్లు జగిత్యాల జిల్లా అని, కళల కాణాచిగా పేరుగాంచిన జగిత్యాలకు రావడం ఇక్కడ షూటింగ్ చేయడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీ సహజ నటుడు ఎల్బీ శ్రీరాం



అన్నారు. ఈరోజు బుధవారం ధరూర్ హౌసింగ్ బోర్డ్ లో జరిగిన జానపద పాట చిత్రీకరణకు విచ్చేసిన ఎల్బీ శ్రీరాం ను కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు పట్టు శాలువా, బొకే తో ఘనంగా సన్మానించారు. త్వరలో కళాశ్రీ నిర్వహించే కార్యక్రమానికి విచ్చేసి వారు అందించే పురస్కారాన్ని స్వీకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కోటగిరి వంశీ, ప్రముఖ నటులు పుష్ప ఫేం మల్లారెడ్డి, డైరెకేర్ రామ్ మొగలోజి, డ్యాన్స్ మాస్టర్ రాజేష్, యూ ట్యూబ్ స్టార్ రామ్ తదితరులు హాజరయ్యారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో
# ఎర్రజెండా ఎగురవేస్తాం

కమ్యూనిస్టు పార్టీ పుట్టిందే పేదల కోసం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** రానున్న ఎన్నికల్లో పొత్తులు ఉన్నప్పటికి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వదులుకునేది లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎర్రజెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముల్కనూర్లో ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిపిఐ మండల స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంపీటీసీ నుండి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగి కమ్యూనిస్టు పార్టీ ఆదేశానుసారం పేదల పక్షాన పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టిందే పేదల కోసం, పేదల పక్షాన పోరాటాలు చేసిన పార్టీ అని గుర్తు చేశారు. విద్య, వైద్యం పూర్తిస్థాయిలో ఎవరికి అందడం లేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని మనకు హక్కులు కల్పించారు. అందుకే అంబేద్కర్ పది సంవత్సరాల్లో అందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం అందరికీ అందాలనే కనీస హక్కులను పౌరులందరికీ అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయని, వారి స్వార్థం కోసం బిజెపి పార్టీ అన్ని ధరలు పెంచి పన్నులు విధించి ప్రజలను దోపిడీకి గురి చేస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం ఇప్పుడు పత్తా లేకుండా పోయిందని విమర్శించారు. బిజెపి పార్టీ పూర్తిగా మతోన్మాద సిద్ధాంతాన్ని నమ్ముకొని ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. మతాన్ని నమ్ముకుని పని చేయవద్దని మనందరం తల్లి గర్భం నుండి జన్మించిన వారమే అని అందరం సమానమేనని అన్నారు. దేశ సంపద ఇప్పుడు కొద్ది మంది చేతుల్లోనే ఉందని అది పోరాటాల ద్వారానే బడుగు బలహీన వర్గాలకు అందుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందేలా పేదలందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేవరకు ఎర్రజెండా ఆధ్వర్యంలో భూపోరాటాలు ఆగవన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడుంటే అక్కడ ఎర్ర జెండాలు పాతి అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తామన్నారు. ప్రభుత్వ భూమి ఉంది ఇంటి నిర్మాణం కోసం నిరుపేదలకు ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. కొత్తగా పెళ్లయిన జంటలకు రేషన్ కార్డు తో పాటు, 57 సంవత్సరాలు పూర్తయిన వృద్ధులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ప్రజల సొమ్ము ఎప్పుడూ ప్రజలకే చెందాలని దానికనుగుణంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. భీమదేవరపల్లి మండలంలోనీ అన్ని గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఏర్పడాలని జనవరి ఒకటో తారీకు లోపు శాఖలు ఏర్పాటుచేసి ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగరవేయాలన్నారు. జనవరి 15 తర్వాత మండలంలోని ప్రతి గ్రామానికి వచ్చి ప్రజా





సమస్యలను తెలుసు కుంటానన్నారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీతో పొత్తులు ఉంటే దానికి అనుగుణంగా మన సమస్యలను పరిష్కరించునే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజనర్సు, సహాయ కార్యదర్శి రెంటాల శ్యామ్, ప్రణీత, సాంస్కృతిక పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉట్కూరి రాములు, లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులు మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా మహిళా కార్యదర్శి మంచాల రమ, నాయకులు మంచాల తిరుపతి, ఆదరి రమేష్, పప్పు రాజమౌళి, నదునూరి సదానందం, టేకుమట్ల అశోక్, మార్పు కృష్ణారెడ్డి, రావుల తిరుపతి, ఐశ్వర్య, మహిమ, రంజిత్, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూస్వామి లక్ష్మణ్ సింగ్ కాజేసిన సీలింగ్ మిగులు భూమిని
# స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** నెల్లుట్ల భూస్వామి లక్మంసింగ్ అక్రమంగా కాజేసిన సీలింగ్ మిగులు భూములను వెంటనే స్వాధీనం చేసుకొని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని, ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని మాజీ శాసనసభ్యులు సీపీఐ జిల్లాకార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా జనగామ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి తహశీల్దార్ శ్రీ రమేష్ ద్వారా వినతిపత్రం ఇచ్చిన అనంతరం ధర్నాను ద్దేశించి రాజారెడ్డి మాట్లాడుతూ.... డబుల్ బెడ్రమ్స్, కొత్తవారికి రేషన్ కార్డ్స్, పెన్షన్స్, స్వంత స్థలం ఉన్నవారికి ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, అందరికి దళిత బంధు ఇవ్వాలని అన్నారు.సమస్యల సాధనకు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. మరోవైపు పేదలకు ఇవ్వడానికి భూములు లేవు అంటారు. కానీ మేము భూములను చూపించిన వాటిని స్వాధీనం చేసుకోరు, నెల్లుట్ల భూస్వామి లక్మంసింగ్ కుటుంబానికి చెందిన భూమి, భూ సిలింగులో 12 నెలలు నీటిలో మునుగుతుందని తప్పుడు డిక్లరేషన్ తో కాజేసిన సీలింగ్ మిగులు భూమిని కమ్యూనిస్టు పార్టీగా, వెలికితీసి, ప్రజలకు పంచాలని నేటికి పోరాడుతున్నామన్నారు. అధికారులు భూస్వామి పట్ల కఠినంగా లేని కారణంగా, భూస్వామి అట్టి భూములు అమ్ముతున్న అక్రమ నిర్మాణాలు చేస్తున్నా, పట్టించు కోవడంలేదు. ఇలాగే కొనసాగితే అధికారులు వాటిపై చర్యలు తీసుకోపోతే, ఆ భూములను ప్రజలు అక్రమించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే జనగామలోని రంగప్ప చెరువు మత్థడి నీరు టౌన్ లో ఆగకుండా,బయటకు పంపించుటకు చర్యలు తీసుకోవాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణము చెయ్యాలని, డబుల్ బెడ్ రూమ్స్ పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇల్లు లేనివారికి




నిర్మించి ఇవ్వాలని, హైదరాబాద్ రోడ్ బైపాస్ లోగల ఇందిరమ్మ కాలనిలో మౌలిక వసతులు, దారి సమస్య, పరిష్కరించాలని రంగప్ప చెరువు పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు.

# కేజీ వీల్స్ ట్రాక్టర్స్‌తో రోడ్లు ధ్వంసం

తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు

**భీమదేవరపల్లి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** పొలం నాటుకు చదును చేసేందుకు వెళ్లే ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ తో రోడ్లపైకి రావడంతో రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అవుతున్నాయనీ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లను రోడ్ల వెంట ఫుల్ వీల్స్ తో వెళు తుండడంతో రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల మయమైన రోడ్లకు మరమ్మత్తులు లేక ప్రయాణికులు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారనీ, ఓవైపు ప్రభుత్వం లక్షల రూపాయలతో తారు రోడ్లు వేస్తే అది కాస్త కొద్ది నెలల వ్యవధిలోనే గుంతల మయంగా మారుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు పొలం వద్దకు చేరుకున్నాక కేజీ వీల్స్ బిగించాల్సి ఉన్నప్పటికీ యజమానులు ఖాతరు చేయకపోవడంతో రోడ్లపై గుంతలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సెక్రటరీ రేణిగుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, అంబాల చక్రపాణి, కొమ్ముల నగేష్, అంబాల బక్కరాజ్, మాడుగుల సంపత్ కుమార్, బొల్లంపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామవాసి సోమరాజుపల్లి గ్రామంలో గడ్డం లక్ష్మి నారాయణ అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలకు శాగా ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున కట్ర అందజేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాగ దేవరాజ్. ఇది 85వ అంత్యక్రియలకు సహాయం.



## కల్నల్ డా. మాచర్ల బిక్షపతి ముదిరాజ్‌ను
# సన్మానించిన ఎంపీ మాలోతు కవిత

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** బి.ఆర్.ఎస్. ఎంపీ మాలోతు కవిత జనగామకు చెందిన ప్రముఖ వైద్యులు, స్వచ్ఛంద సేవకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్‌ను జనగామలో బుధవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మధ్యకాలంలో తన





చిన్ననాటి స్నేహితురాలు భర్త డాక్టర్ బిక్షపతి సేవా కార్యక్రమాలు అనోట ఈనోట వింటూ సంతోషం వ్యక్తం చేసిన కవిత ఎలాగైనా ఒకరోజు కలవాలని అనుకున్నారు.కార్యక్రమాల్లో బిజి ఉన్నప్పుడు జనగామకు వచ్చి కలిసి ఎంతో ఆనంద పడ్డారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. నాడు భరతమాత సేవలో 23 సంవత్సరాలు సుదీర్ఘ గా సేవలందించి కరోనా సమయంలో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడి ప్రముఖ జీ తెలుగు న్యూస్ ఛానల్ ఉత్తమ డాక్టర్ అవార్డును బి.ఆర్.ఎస్. పార్టీ తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు పొందారు. గ్రామీణ స్థాయి నుంచి ఐక్యరాజ్యసమితి వరకు ఎంతోమంది ప్రజలకు సేవలు అందించారు. డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ కవులు, కళాకారులు, యువత,అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భాలు ఉన్నాయి. బమ్మెర లో ఇటీవల పోతన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకునే సంకల్పించిన సంకల్పబలానికి కవిత హర్షం వ్యక్తం చేశారు.

## ఈనెల 26న
# దివంగత కవుల క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ ఆధ్వర్యంలో ఈనెల 26న జనగామ జిల్లాలోని దివంగత కవుల జయంతి వర్ధంతుల వివరాలు తెలిపే క్యాలెండర్ ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ వైద్యులు, బమ్మెర



సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి బుధవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ మాట్లాడుతూ.... జనగామ జిల్లా మరుగున పడిన కవులను వెలికితీసి నేటి తరానికి పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా దివంగత కవుల క్యాలెండర్ ప్రచురించామని అన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు బతుకమ్మ కుంట సమీపంలోని వై.ఎస్.ఆర్. లయన్స్ భవన్ లో క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి, సామాజిక వేత్త డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వరరావు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, కవి సౌజన్య డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, ఆర్.డి.వో. సి.హెచ్. మధుమోహన్, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, ఎడవెల్లి కృష్ణారెడ్డి పాల్గొంటారని, ఈ సందర్భంగా దివంగత కవుల సంబంధికులు అనుభవాలను పంచుకుంటారని, కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని జి. కృష్ణ కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సంపాదక వర్గం పెట్లోజు సోమేశ్వరాచారి, పానుగంటి రామమూర్తి, అయిలా సోమనర్సింహచారి, చిలుమోజు సాయికిరణ్, లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్ కుమార్, సంకటి బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులు
# "డిసెంబర్ 23న చలో సిద్దిపేట"

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణం సిఐటియు కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కోమటి చంద్రశేఖర్



అధ్యక్షులుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి సంఘం జిల్లా కార్యదర్శి పులి మల్లేష్ మాట్లాడుతూ.... డిసెంబర్ 23న సిద్దిపేట పట్టణంలో సిఐటియు రాష్ట్ర 4 బహిరంగ సభ మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉంటుందని అన్నారు. ఈ బహిరంగ సభకు కేరళ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు కామ్రేడ్ వి. శివన్ కుట్టీ హాజరు అవుతున్నారు. కార్మిక కర్షక కార్మికులు పాల్గొనాలని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది అన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ జిల్లా నాయకులు మల్లవ్వ, స్వామి, సత్యం, మోహన్ అలియాస్ టింకు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అవినీతిని చెండాడాల్సిందే!

రాజకీయాలంటే సవాళ్లు...ప్రతి సవాళ్లు కాదు.. తమ సవాళ్లతో ప్రజలను బురిడీ కొట్టించడం ద్వారా సమస్యలను పక్కదారి పట్టించడం రాజకీయాల్లో అలవాటు చేసుకున్నారు. కేసులపై సవాళ్లు విసరడం ఎంతవరకు సబబో ఆలోచించాలి. ఇటీవల బిఆర్ఎస్ నాయకులు కవిత, పైలెట్ రోహిత్ రెడ్డిలపై ఇడి కేసులు నమోదయ్యాయి. లిక్కర్ స్కామ్‌లో ఎపికి చెందిన మాగుంట శ్రీనివాసులు రెడ్డిపైనా ఫిర్యాదులు వచ్చాయి. ఇక సిఎంగా ఉన్న జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇవన్నీ దాచేస్తే దాగని నిజాలి. వీటిని పక్కన పెట్టి పరస్పర విమర్శలు చేసుకోవడం సరికాదు. తనపై కేసుల విషయంలో కేంద్రం కుట్రలు చేస్తోందని కవిత ఇప్పటికే ఆరోపించారు. పైలెట్ రోహిత్ రెడ్డి కూడా అలాగే ఆరోపణలు చేశారు. ఎదుటివాళ్లపై కేసులు పెట్టి వేధి స్తున్న జగన్, కెసిఆర్ ప్రభుత్వాలు తమవరకు వచ్చే సరికి కేంద్రాన్ని ఆడిపోసుకుంటున్నారు. జగన్ కూడా కేసుల నుంచి తప్పించుకుంటూ వస్తున్నారు. అధికారంలో ఉంటే కేసులు ఉండవన్న భావన సరికాదు. దర్యాప్తు సంస్థలు ఏళ్లతరబడి విచారణలు చేస్తూ కేసులను నీరుగార్చడం కూడా సరికాదు. నయీం డైరీకేసు, మియాపూర్ భూకుంభకోణం, డ్రగ్స్ కేసులను తెలంగాణ ప్రభుత్వం ఎలా నీరుగార్చిందో చూస్తూనే ఉన్నాం. ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నేతలపై వస్తున్న విమర్శలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఎపిలో కూడా ఇలాంటి వ్యవహారాలనే చూస్తున్నాం. అధికార పార్టీ వారు తెగబడుతున్నారు. విపక్షా లకు చెందిన వారిపై కేసులు పెడుతున్నారు. దాడులు, కేసులతో ఎపిలో పరిస్థితి దారుణంగా ఉంది. ఎసిబి కేసులు ఎలా పెడుతున్నారో గమనించాం. మంత్రి అంబటి రాంబాబుపై అవినీతి మరక అంటినా కిమ్మనడంలేదు. అలాగే ఎమ్మెల్యేల దందాలపైనా చలనంలేదు. ఇలా ప్రజలు దోచుకునేందుకు రాజకీయాలు నెరపడం రాజకీయాల్లో చూస్తున్నాం. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పన సమయంలో.. కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ రెడ్డి, అభిషేక్ బోయినపల్లి, ఆడిటర్ బుచ్చిబాబు,పెర్నార్డ్ రికార్డ్‌కు చెందిన బినయ్‌బాబు పలుమార్లు ఆప్ నేతలతో భేటీ అయ్యారని, హోల్‌సేల్, రిటైల్ ఉత్పత్తిదారులతో కుమ్మక్కై సిండికేట్‌ను ఏర్పాటు చేశారని ఛార్జిషీటులో సిబిఐ స్పష్టం చేసింది. దీనిపై కవిత ఇప్పటికే ఎదురుదాడి మొదలు పెట్టింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అంటూ సాగ తీసింది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై మాత్రం సమాధానం చెప్పడం లేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో ఎమ్మెల్సీ కవిత పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోతున్న వైనంపై అధికార పార్టీ నేతలు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారే తప్ప విచారణ జరగాలని కోరుకోవడం లేదు. ఇదంతా బిజెపి కుట్రగా ఆరోపిస్తున్నారు. నిప్పు లేనిదే పొగరాదు. నిజానికి కవితపై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అందులో ఎంతోకొంత నిజం లేకుంటే ఇలా జరుగుతుందా అన్నది ఆలోచన చేయాలి. తొలుత కవిత పాత్రపై కేవలం లీకులు



ఇచ్చిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్రమంగా ఆమె పేరును ప్రముఖంగా చూపిస్తోంది. దినేశ్ అరోరా వాంగ్మూలంలో మొదటిసారి సౌత్‌గ్రూప్ కంపెనీతో కలిపి కవిత పేరును ప్రస్తావించిన ఈడీ.. నెమ్మదిగా ఆమె చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సమీర్ మహేంద్రుపై ఈడీ దాఖలు చేసిన 181 పేజీల చార్జ్‌షీట్ ఈ ప్రశ్నలకు అవుననే సమాధానాలు చెబుతోంది. అందులో 28సార్లు కవిత పేరును ప్రస్తావించింది. కవితతో కలిసే సమీర్ మహేంద్రు మద్యవ్యాపారం చేసినట్లు వెల్లడించింది. కవిత, మాగుంట రాఘవ్, శరత్‌రెడ్డి నిర్వహిస్తున్న సౌత్‌గ్రూప్ ఈ కుంభకోణంలో కీలకంగా వ్యవహరించిందని దినేశ్ అరోరా వాంగ్మూలాన్ని ఉటంకిస్తూ పేర్కొంది. అరుణ్‌పిళ్ళై, అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబులు సౌత్‌గ్రూప్ తరఫున ఢిల్లీలో ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపింది. నిజానికి ఇవన్నీ కట్టుకథలు అనడానికి లేదు. ఎక్కడో వీరందరికి బంధం ఉండేవుంటుంది. అందుకే ఉచ్చు బిగుస్తోంది. దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించడానికి లేదు. నిజానికి రాజకీయ కుట్ర అయినా ఇందులో నిజం ఉండకపోతే కేసు నిలవదు. తప్పులు చేసిన వారిని ఇరికించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడంలో అన్ని పార్టీలు ఆరితేరాయి. జగన్, కెసిఆర్ కావచ్చు..మోడీ కావచ్చు..ఎవరికి వారు తమ పద్ధతిలో వీటిని ఉపయోగించుకుంటున్నారు. ఇవి నిజమా కాదా అన్నది కోర్టు ల్లో తేలనుంది. అయితే కాలయాపనలతో కేసులను నీరుగార్చడంలో అందరూ ఆరితేరారు. ఇకపోతే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో దక్షిణాది నుంచి ఆప్‌కి చెందిన కొందరు నేతలకు హవాలా మార్గంలో ముడుపులు అంది నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పునరుద్ఘాటించింది. మద్యం పాలసీ కుంభ కోణంలో సిండికేట్ కారణంగా ఢిల్లీ సర్కారుకు రూ. 2,873 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు చార్జ్‌షీట్‌లో స్పష్టంచేసింది. ఈ కేసులో సమీర్ మహేంద్రుపై ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం పరిగణనలోకి తీసు కుంది. ఈ కుట్రలో ఆప్‌కు మొత్తం రూ. 100 కోట్ల ముడుపులు అందాయని తెలిపింది. సమీర్ మహేంద్రు రూ. 295.45 కోట్ల మేర నేరానికి పాల్పడ్డారని, ఈ మేరకు సాక్ష్యాధారాలు లభించాయని ఈడీ పేర్కొన్నట్లు కోర్టు స్పష్టం చేసింది. మొత్తంగా ఇదంతా చిక్కుముడిలా ఉంది. ఇందులో అందరూ తలా ఒక చేయి వేసినట్లుగానే కనిపిస్తోంది. ఈ క్రమంలో లోతుగా విచరణ జరపాల్సిందే. అలాగే పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు దోషులైనా బోను ఎక్కించాల్సిందే. రాజకీయాల్లో అవినీతికి తావులేని విధంగా చర్యలు తీసుకోవాల్సింది. అవినీతిలో ఎంతటి రాజకీయ నాయకులు ఉన్నా నిగ్గు తేలాల్సిందే. లిక్కర్ స్కామ్ ఒక్కటే గాకుండా దేశంలో అవినీతి కేసులన్నింటిపైనా దృష్టి సారించాలి.

అప్పుడే మోడీ ప్రభుత్వంపై నమ్మిక ఏర్పడుతుంది. రాజకీయ నాయకులకు కూడా భయం ఉండాలి. రాజకీయ అవినీతికి పాతర వేస్తే తప్ప ప్రజలకు న్యాయంజరగదు. పాలనలో పారదర్శకత రావాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం బలోపేతం కాగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

### చిన్న చూపు

ఒక దట్టమైన అడవి ఉండేది.ఆ అడవిలో అనేక జంతువులు జీవిస్తున్నాయి. ఆ అడవికి సింహం రాజుగా ఉన్నాడు. అడవిలోని చిన్న జంతువులంటే సింహానికి చాలా చిన్న చూపు ఉండేది. వాటి మాటకు విలువ నిచ్చేది కాదు.

సింహానికి తోడేలు మంత్రిగా ఉంది. దానికి కావలసిన సమాచారాన్ని అందించేది. ఆహారం కూడా తెచ్చి పెట్టేది. సింహం గుహను విడిచి పెట్టి



ఎక్కడికి వెళ్ళేది కాదు. హాయిగా జీవితం గడుపుతోంది సింహం.

కాలం ఎప్పుడు ఒకే విధంగా ఉండదు. సింహానికి ఉన్నట్లుండి ఒక అంతు పట్టని వ్యాధి సోకింది. రోజు రోజుకు సింహం ఆరోగ్యం క్షీణించి పోతోంది, చిక్కి శల్యమైయ్యింది. మంత్రి తోడేలుకు ఏమి చేయాలో అర్థం కాలేదు. రాజు పరిస్థితిని చూసి మనసులోనే బాధ పడేది.

అదే అడవిలో ఒక కుందేలు ఉండేది. ఆ కుందేలు ఎంతటి మొండి వ్యాధికైన ఔషద మూలికలతో చికిత్స చేసేది.ఈ విషయం తోడేలుకు తెలిసింది. అడవిలోని చిన్న జంతువులను వెంట తీసుకుని కుందేలు వద్దకు వెళ్లింది. మన రాజు సింహానికి వైద్యం చేయమని తోడేలు అడిగింది. కుందేలు ససేమిరా ఒప్పుకోలేదు. మీ రాజుకు మాలాంటి చిన్న జంతువులంటే చాలా తెలిక భావం ఉంది అన్నది. సింహం ఇప్పుడు చాలా కష్టాల్లో ఉంది, మొండిపట్టు తగదని తోడేలు, చిన్న జంతువులు కుందేలుకు నచ్చజెప్పాయి, కుందేలు సరే అనక తప్పలేదు.

కుందేలు ఔషద మూలికలు తీసుకుని, సింహం గుహకు బయలు దేరింది. సింహానికి వైద్యం చేయడం మొదలు పెట్టింది.కొన్ని నెలల్లోనే సింహం కోలుకుంది. వ్యాధి పూర్తిగా నయమై పోయింది. మునుపటి లాగా సింహం తిరగడం మొదలు పెట్టింది. ఈ విషయం తెలిసి అడవిలోని జంతువులన్ని ఎంతో ఆనంద పడ్డాయి.

సింహం తన అనారోగ్యం నయం చేసిన కుందేలును, సహకరించిన చిన్న జంతువులను,తన గుహకు ఆహ్వానించింది. వాటికి చక్కటి విందు భోజనం ఏర్పాటు చేసింది. కుందేలు చేసిన వైద్య సేవలకు సింహం కృతజ్ఞతలు తెలిపింది. ఆ రోజు నుండి అడవిలో ఉన్న అల్ప జీవులను చిన్న చూపు చూడటం మానుకుంది. సింహం. సింహంలో వచ్చిన మంచి మార్పుకు, చిన్న జంతువులు ఎంతో సంబర పడ్డాయి.

నీతి: ఎవరిని తక్కువ భావంతో చూడరాదు.


– దాసరి చంద్రమోహన్
ఎన్ తిమ్మాపురం, గుంతకల్,9177948813

# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు రామానుజుడు

## డిసెంబర్ 22.. శ్రీనివాస రామానుజన్ జయంతి

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం.

అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ఏప్రిల్ 26, 1920) భారత దేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. ఇతడికి పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించాడు.

కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టకపోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరాడు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు.


1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుముకోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. (1729గా 1గీ3 ం 12గీ3గా 9గీ3 ం 10గీ3 ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం.

మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వాడు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్కూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి.

1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశాడు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరాడు. చిత్తు కాగితాలను కూడా బహుజాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవాడు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వవిద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డీ (1877–1947)కి పంపారు.

ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించాడు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించాడు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కాడు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది.

రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజసిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వాడు. రామాను జన్‌లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం....

# పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి

## ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి

మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. అయినా కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోలేక పోతున్నారు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించా రంటూ, అందుకే గుజరాత్‌లో భారీ మెజార్టీతో గెలిపించారని చెప్పుకోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. సంస్కరణలు ప్రజలు ఆమోదిస్తే ఢిల్లీలో, హిమాచల్ ఓటముల గురించి కూడా చెప్పాలి. ప్రజలు బాగుపడితే లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది ఆలోచన చేయాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దు కుంటామని ప్రకటించడంలేదు. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే ఫలితాలు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. అందుకే హిమాచల్, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని ఈ ఫలితాలు ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. పేరుకు రాష్ట్ర ఎన్నికలే అయినా ప్రధాని మోడీ విపరీతంగా కష్ట పడాల్సి వచ్చింది. ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రం చేజారిపోలేదనే సంతృప్తి మాత్రమే మిగిలింది తప్ప, ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ని తొలగించలేకపోతున్నామని గమనించాలి. ంస్కరణలంటే ఇవే తప్ప మరోటి కాదని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకో వడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు



హిమాచల్‌లో ఎందుకు ఎదురుగాలి వీచిందో వివేచన చేయాలి. ఏళ్లుగా అధికారంలో లేక, రాష్ట్రస్థాయిలో బలమైన నాయకులు లేక బలహీనంగా ఉన్నప్పటికీ గట్టి పోటీ ఇచ్చి సీట్ల సంఖ్యను పెంచుకున్న కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారంటే కేవలం వ్యతిరేకతతోనే అని బిజెపి నేతాగణం ఆలోచన చేయాలి. ఈ ఎన్నికలు నిస్సందేహంగా జాతీయ రాజకీయాలపై, మోదీ ప్రభుత్వ పరిపాలనపై ప్రభావం చూపుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కర్ణాటకతో సహా పలు రాష్ట్రాల్లో వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో హిమాచల్, ఢిల్లీ ఫలితాల ప్రభావం ఉంటుందనడంలో సందేహం లేదు. ప్రధాని మోడీ ఛరిష్మా, పాలనా సంస్కరణలు బాగా ఉంటే వీటిని ఎందుకు గెల్చుకోలేక పోయారో సమాధానం ఇచ్చుకోవాలి. కేవలం కాంగ్రెస్‌ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహర ధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడు తున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఎందుకు ఆలోచన చేయడం కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హిమాచల్‌లో అధికారం కోల్పోయి బిజెపికి మాత్రం ముచ్చెమటలు పట్టించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. గుజరాత్‌లో తమ పార్టీకి విజయం సాధించే ప్రధాన బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్ షా తమ భుజాలపై వేసుకున్నా, ఇంత దరిద్రంగా ఎందుకు ఓడారో ఆలోచన చేయాల్సిన సమయమిది. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. హిమాచల్‌లో కేవలం అధికార మార్పిడి మాత్రమే జరిగిందని చెప్పడానికి లేదు. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు.

# ఛాందసవాదనతో మహిళలపై తాలిబన్ల ఆంక్షలు

అఫ్ఘానిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి అధికారాన్ని చేజిక్కించు కున్న తాలిబన్లు తమ కాఠిన్యాన్నిప్రదర్శిస్తున్నారు. తొలుత ప్రపంచానికి భయపడి కొంత సంయమనం పాటించిన ముష్కరులు మెల్లగా తమ ఛాందసంతో ప్రజలను వేధిస్తున్నారు. ప్రధానంగా మహిళలపై కఠిన ఆంక్షలు కొనసాగిస్తున్నారు. పురుషులు వెంట లేకుండా మహిళలు ఇండ్ల నుంచి బయటకు రావడానికి వీల్లేదని, బాలికల సెకండరీ స్కూళ్లు మూసివేయాలని, మహిళలు ఉద్యోగాలు చేయకూడదంటూ ఆదేశాలు జారీచేసిన తాలిబన్ పాలకులు తాజాగా మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. దేశంలో మహిళలకు యూనివర్సిటీ విద్యపై నిషేధం విధించారు.మహిళలకు విద్యాబోధనను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీలకు ఉన్నత విద్యాశాఖ మంత్రి నేదా మహమ్మద్ నదీమ్ లేఖ రాశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ ఉత్తర్వులను అమలు చేయాలని ఆజ్ఞాపించారు. అయితే తాలిబన్ల నిర్ణయంపై అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. మహిళలకు యూనివర్సిటీ విద్యపై నిషేధం విధించడం, బాలికల సెకండరీ స్కూల్ మూసివేయడం, మహిళలు, బాలికలపై ఆంక్షలు విధించడం వంటివి వారి హక్కులు, స్వేచ్ఛను హరించడమేనని అమెరికా హోం శాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళల హక్కులను ఇది




కాలరాయడమేనని ఐక్యరాజ్య సమితిలో బ్రిటన్ రాయబారి బార్బరా వుడ్ వార్డ్ అన్నారు. మహిళలకు యూనివర్సిటీ విద్యను దూరం చేస్తూ తాలిబన్లు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.

# రైతు సంక్షేమమే తెలంగాణ లక్ష్యం: నగేశ్

**ఆదిలాబాద్,డిసెంబర్21:** తెలంగాణలో రైతులకు 24 గంటల కరెంట్ అందివ్వడంతో పాటు, ఎకరాలకు పదివేల ఆర్థిక సాయం అందించడం ద్వారా వారికి అండగా ఉంటున్న ఏకైక సిఎం కెసిఆర్ అని మాజీ ఎంపి గోడం నగేశ్ అన్నారు. సిఎం కెసిఆర్ సంకల్పంతో రైతులకు మహర్దశ కలిగిందన్నారు. 24 గంటల కరెంట్ కారణంగా ఆటోస్టార్టర్లను తొలగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

అలాగే ప్రతి రైతు పొలాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కేసీఆర్ సర్కారు పనిచేస్తోందని అన్నారు. ఇటువంటి సాహసోపేతమైన బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన సీఎం కేసీఆర్‌కు రైతులు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. సమస్యలను ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, చిన్న, చిన్న కారణాలతో పనులను నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిపై
# నిరాధార ఆరోపణలు

### కీసర ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ ధర్నా

**మేడ్చెల్,డిసెంబర్21(ప్రజామంటలు):** మంత్రి మల్లారెడ్డిపై కీసర బీజేపీ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని..ఆయన చేసిన సేవలు కనిపిస్తలేవా అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన బీజేపీ నేతపై తాము పీఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. గ్రామ పంచాయతీలో అవినీతి జరిగితే అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కీసర ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కీసర మండల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కీసర గ్రామ పంచాయతీలో అవినీతి అక్రమాలపై బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేశాడు.ప్రతి గ్రామ పంచాయతీ నుండి పది లక్షల రూపాయలు మంత్రి మల్లారెడ్డి తీసుకుంటున్నాడని సోషల్ మీడియాలో వీడియో వైరల్ చేశాడు. బీజేపీ నాయకుడు చేసిన ఆరోపణలు సరికావని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. ధర్నా అనంతరం కీసర పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లరపు ఇందిరా, స్థానిక సర్పంచ్ మాధురి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు భాను ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారో లోపాలను
# సరిదిద్దే యత్నం

### అందుకే న్యూట్రిషన్ కిట్ల పంపిణీ: ఇంద్రకరణ్

**ఆదిలాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు):** గర్భిణిల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల



పంపిణీకి శ్రీకారం చుట్టిందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లు గర్భిణులకు వరం లాంటిదని పేర్కొన్నారు. బిడ్డ సంరక్షణ కోసం ఇప్పటికే కేసీఆర్ కిట్ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం, తల్లి సంరక్షణ కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా రక్త హీనత నమోద వుతున్న తొమ్మిది జిల్లాలో ఆదిలాబాద్ జిల్లా ఒకటని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల కిట్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, దీని కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లు ఖర్చు చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, కలెక్టర్ సిక్తా పట్నాయక్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షా 25వేల మంది
# గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

**వికారాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు):** రక్తహీనత తక్కువగా ఉన్న తొమ్మిది జిల్లాలో లక్షా 25వేల మంది గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను



ప్రభుత్వం అందజేస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ల పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల ఆరోగ్య రక్షణకు శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఎనీమియా 79 శాతంగా ఉందని అందువల్లనే ఈ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. వికారాబాద్ జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు యూపీహెచ్‌సీలలో4461 మందికి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 13,90,634 మంది లబ్దిదారులకు, రూ. 243 కోట్లు విలువ చేసే 12,85,563 కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామన్నారు.

## మధ్యాహ్నభోజనంతో
# పిల్లలకు అస్వస్థత

### దయ్యం పట్టిందంటూ మాంత్రికుడితో చిట్కా
### విషయం తెలిసి రంగప్రవేశం చేసిన పోలీసులు

**లక్నో,డిసెంబర్21:** ప్రభుత్వ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అయితే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించకపోగా మంత్రగాడిని స్కూల్‌కు పిలిపించారు. విస్తుపోయే ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మహోబా జిల్లాలో జరిగింది. కుల్‌పహాడ్ పరిధిలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 15 మంది విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారు. అయితే ఆ స్కూల్ సిబ్బంది వారిని హాస్పిటల్‌కు తరలించలేదు. అస్వస్థత చెందిన బాలికల చికిత్స కోసం మాంత్రికుడ్ని పిలిపించారు. పోలీసులు, అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో వారు వెంటనే ఆ స్కూల్‌కు చేరుకున్నారు. మాంత్రికుడ్ని అక్కడి నుంచి వెళ్లగొట్టారు. అస్వస్థత చెందిన విద్యార్థినులను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆహార నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. బాలికల చికిత్స కోసం మంత్రగాడిని పిలిపించడంపై దర్యాప్తు చేపట్టారు.
మరోవైపు మూడు రోజుల కిందట ఆ స్కూల్‌కు చెందిన కొందరు విద్యార్థులు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలిసింది. అయితే ఆ స్కూల్లో దెయ్యాలు తిరుగుతున్నాయని, అందుకే తమ పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. తెల్ల చీర కట్టుకున్న ఒక మహిళను తొలుత ఒక బాలిక చూసినట్లు చెప్పారు.

## మూఢనమ్మకాలను సామాజిక సమస్యగా
# ప్రభుత్వం గుర్తించాలి..

### మంత్రాలు మహిమలు చేతబడులు నిరూపిస్తే 10 లక్షల బహుమతి,
### భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్

**ధర్మపురి డిసెంబర్ 21 (ప్రజా మంటలు):** మూఢనమ్మకాలను సామాజిక సమస్యగా ప్రభుత్వం గుర్తించాలని మంత్రాలు మహిమలు దయ్యాలు చేతబడులు ఉన్నాయని నిరూపిస్తే 10 లక్షల బహుమతిని అందిస్తామని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ తార అధ్యక్షతన సైన్సు-మూఢనమ్మకాలు అనే అంశంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మంత్రాలు, మహిమలు, దయ్యాలు భూతాల పేరుతో భూత వైద్యులు దొంగ స్వాములు అమాయకులైన ప్రజలను ఆర్థికంగా సామాజికంగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 51 ఏహెచ్ ప్రకారం ప్రజల్లోని మూఢనమ్మకాలను పారదోలాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంటుందని. పల్స్ పోలియోలు ఏ విధంగా ప్రచారం చేస్తుందో అలానే గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రభుత్వం ప్రచారం చేయాలని. మూఢనమ్మకాల పేరుతో దోపిడీ చేసే దొంగ స్వాములను, బాబాలను, మాంత్రికులను, భూత వైద్యులను అరెస్టు చేయాలని. విద్యార్థులు విద్యార్థి దశలోనే సైన్స్ పై



పచ్చి వేపాకులపై నీటితో మంటలు పుట్టిస్తున్న నరేష్

అవగాహన పెంచుకొని మూఢనమ్మకాలను వీడాలని. దొంగ స్వాములు బాబాలు భూత వైద్యులు మూఢనమ్మకాల పేరుతో చేసే మోసాలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థుల ముందు నరేష్ ప్రదర్శించారు. కత్తిని కడుపులోకి దించుకోవడం, నీటిలో రంగులు సృష్టించడం, ఇసుక నుండి కాయిన్స్ తీయడం, నోట్లో మంటలు లేపడం, విద్యార్థి చేతిపై కిరోసిన్ తో కాల్చడం, ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం, వేపాకులపై నీటితో మంటలు లేపడం, ఉరితాడు మాయం చేయడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మమత, రజిత, రజిని , అశ్విని, సుమలత, హరిప్రియ, సౌజన్య, అంజమ్మ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేంద్రంగా మారిన సిరిసిల్ల సెస్

### విద్యుత్ సంస్థలను నీరుగారుస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపణ

**జగిత్యాల,డిసెంబర్21(ప్రజామంటలు):** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం అవినీతి మయంగా మారిందని



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఉచిత విద్యుత్‌కు రూపకల్పన చేసింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ విద్యుత్ సంస్థలను సమర్థవంతంగా నడిపిందని చెప్పారు. కానీ నేడు విద్యుత్ సంస్థల్లో రూ. 21వేల కోట్ల బకాయిలు ఏర్పడ్డాయని విమర్శించారు. తమ తప్పులను కప్పి పుచ్చుకొని కేవలం ప్రకటనల ద్వారానే తెలంగాణ ప్రభుత్వం కాలం గడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తప్పితే చేసిందేమి లేదని విమర్శించారు. కేసీఆర్ రైతు బంధు ఇచ్చి...అనేక రాయితీలను తీసేశారని వెల్లడించారు. రైతు బంధుతో పాటు..రైతులకు వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గోదావరి నీటిని ఫాంహౌజ్?కు తరలించుకపోయారని..కానీ ఎగువ మానేరును మాత్రం నింపలేకపోయాడని చురకలంటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. రెండు ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే డ్రగ్స్ కేసును సరైన విధంగా విచారించాలన్నారు. కేటీఆర్, బండి సంజయ్ ఒకరినొకరు దూషించుకుంటూ పరువు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సెస్ లో అవినీతి జరిగిందన్నారు. సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో మనస్పర్థలు కామన్ అని చెప్పారు. వాటిని బీఆర్ఎస్ పార్టీ భూతద్దంలో చూపెట్టాలని చూస్తోందన్నారు.

# కాంగ్రెస్‌లో చర్చలతో సమస్యలకు చెక్

### గతంలో అనేకమార్లు ఇలా జరిగింది
### దిగ్విజయ్ రాకతో అన్నీ సర్దుకుంటాయి: మల్లు

**హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు):** కాంగ్రెస్‌లో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని పార్టీ సీనియర్ నేత మల్లు రావి అన్నారు. గతంలో ఇలాంటి సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. దిగ్విజయ్ రాకతో సమస్యలు సర్దుకుంటాయన్నారు. ఇకపోతే నేతలను సమన్వయపర్చడానికే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారని మల్లు రవి స్పష్టం చేశారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి వర్గం పార్టీ కమిటీకి రాజీనామా చేసిందని చెప్పారు. దిగ్విజయ్ పార్టీ నేతలతో మాట్లాడాక.. అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తనకు వందశాతం నమ్మకముందని మల్లు రవి విశ్వాసం వ్యక్తం చేశారు. దిగ్విజయ్ సింగ్ వచ్చిన తర్వాత సీనియర్ నాయకులతో, ఆ తర్వాత రేవంత్ రెడ్డితో మాట్లాడతారని చెప్పారు. వీటితో పాటు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో పనిచేయడంపై మాట్లాడతారని తాము అనుకుంటున్నట్టు మల్లు రవి తెలిపారు. ఏ సమస్యా లేకుండా అందరూ కలిసి ఉండాలని, అందర్నీ సమన్వయపర్చడానికే ఆయన వస్తున్నారని చెప్పారు. ఇలా చాలా సార్లు కాంగ్రెస్ లో వచ్చిన సమస్యలపై మాట్లాడుకున్న సందర్భాలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఒక కేసుపై కోర్టులో వాదనలు జరుగుతున్నపుడు బయట ఎవరూ దానిపై వ్యాఖ్యలు చేయకూడదని, అలాగే దిగ్విజయ్ సింగ్ ఎలాగూ ఇక్కడికి వస్తున్నారు.. కాబట్టి మళ్లీ ఆయన ఏం మాట్లాడుతారు.. సమస్య ఏంటీ అన్న దానిపై మాట్లాడడం



మంచిది కాదని మల్లు రవి అన్నారు. ఇప్పుడున్న సీనియర్ కాంగ్రెస్ నేతలంతా సేవ్ కాంగ్రెస్ అంటున్నారు కాబట్టే హై కమాండ్ దీనిపై చర్చించాలను కుంటోందని, సేవ్ బీజేపీ అనేది వాళ్ల నినాదం అయితే వాళ్లు వచ్చేవాళ్లు కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఈ రోజు సాయంత్రం దిగ్విజయ్ సింగ్ హైదరాబాద్ కు రానున్నారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను గాడిన పెట్టే పనిలో భాగంగానే ఆయన రేపు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యం : మంత్రి నిరంజన్ రెడ్డి

**జోగులాంబగద్వాల,డిసెంబర్21(ప్రజామంటలు):** తెలంగాణలో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తుందని వ్యవసాయ గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డను అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. మనం తీసుకునే ఆహార నియమాల వల్లే జీవన విధానంలో మార్పులు



శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కేఎస్ ఫంక్షన్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వస్తుంటాయని చెప్పారు. దేశానికి ఆదర్శం ఈ పథకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, అబ్రహం, జిల్లా పరిషత్ చైర్మన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నాగోబా జాతర సందడి

**ఆదిలాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు):** ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర సందడి మొదలయ్యింది. వచ్చే నెలలో జరిగే జాతరకు సంబంధించిన సన్నాహాలు మొదలయ్యాయి. నాగోబా దేవతకు అవసరమయ్యే గంగాజాలాన్ని తెచ్చేందుకు మెస్రం వంశీయులు కాలినడకతో బయల్దేరుటకు సిద్ధమవుతున్నారు. మెస్రం వంశంలోని 22 తెగలకు చెందిన వారు హాజరై కాలినడకతో బయల్దేరుతారని నిర్ణయించారు. దీనికి సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా గుడినిఆధునీకరించారు. ప్రచార రథం బయలు దేరి ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించడంపై చర్చించారు. ఐదు రోజుల పాటు ప్రచార రథం పర్యటించి కేస్లాపూర్ చేరుకుంటుందని మెస్రం వంశీయులు నిర్ణయించారు.

## ఖమ్మం సభకు
# బయలుదేరిన చంద్రబాబు

### అడుగడుగునా ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**హైదరాబాద్,డిసెంబర్21(ప్రజామంటలు):** ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు బేగంపేట రసూల్ పురా చౌరస్తా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విక్టరీ సింబల్ తో అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆ తర్వాత పార్టీ జెండాను చంద్రబాబు ఆవిష్కరించారు. ఖమ్మంలో జరిగే టీడీపీ సభకు వనస్థలిపురం మీదుగా వెళ్తుండగా.. చంద్రబాబుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఉన్నట్టుండి చంద్రబాబుపై గజమాల పడడంతో పెను ప్రమాదం తప్పింది. చంద్రబాబుపై గజమాల పడిన వెంటనే ఆయన వెనుకాలే ఉన్న భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి.. దాన్ని తీసివేశారు. ఆ తర్వాత అక్కడ కార్యకర్తల సందడిని కంట్రోల్ చేశారు. మరోవైపు..చౌటుప్పల్ లో కూడా చంద్రబాబుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చౌటుప్పల్ లో మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఖమ్మంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణ సభ నిర్వహిస్తున్నారు. టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ సభ ఏర్పాటు చేశారు. సాయంత్రం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో టీడీపీ సభ కొనసాగనుంది

## బస్తీ దవాఖానాలను
# పట్టించుకోవడం లేదు

### మజ్లిస్ వ్యతిరేక ప్రాంతాలపై నిర్లక్ష్యం
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాదు,డిసెంబర్21(ప్రజామంటలు): నగరంలో మజ్లీస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న బస్తీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కొండాపూర్, మాదాపూర్, హైటెక్




సిటీని మాత్రమే అభివృద్ధి చేస్తుందన్నారు. బస్తీలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధిలైట్లకు నిధులు కేటాయించని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే హైదరాబాద్లో బస్తీలు అద్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు ఉండే బస్తీలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు.. కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకపోవడంతో ధర్నాలు చేస్తున్నారని చెప్పారు. బస్తీలకు నిధులు కేటాయించి పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్ నగర్, మల్లేపల్లి డివిజన్లలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నారు. ఆఫీస్ నగర్ డివిజన్ పరిధిలోని దాయిబాగ్ లో వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ లో నెలకొన్న సమస్యలపై అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో స్ట్రీట్ లైట్లు, గుంతలకు సంబంధించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నాంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## శివసేన ఎంపి సంజయ్ రౌత్
# వివాదాస్పద వ్యాఖ్యలు

### బెళగాంలోకి చైనాలా చొచ్చుకుపోతాం

**బెంగళూరు,డిసెంబర్21:** కర్ణాటక-మహారాష్ట్ర మధ్య సరిహద్దు వివాదం ఇంకా కొనసాగుతున్నది. బెళగాం విషయం రెండు రాష్ట్రంలో బెట్టుతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో బెళగాంలో నిర్మించిన అసెంబ్లీ భవనంలోనే ప్రస్తుత శీతాకాల సమావేశాలను కర్ణాటక నిర్వహిస్తున్నది. దీనిపై మహారాష్ట్ర నేతలు కారాలు మిరియాలు నూరుతున్నారు. ఇదే సమయంలో శివసేన (ఉద్దవ్ వర్గం) ఎంపీ సంజయ్ రౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.



చైనా దేశం మాదిరిగానే కర్ణాటకలోకి వస్తామంటూ కొత్త వివాదానికి తెర లేపారు.' మన దేశంలోకి చైనా ప్రవేశించినట్లుగానే.. మేం కర్ణాటకలోకి వెళ్తాం.. మాకు ఎవరి అనుమతి అవసరం లేదు.. చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని అనుకుంటున్నా కర్ణాటక సీఎం బొమ్మై అస్సలు ఒప్పుకోవడం లేదు. మాపై నిప్పులు చెరుగుతున్నారు. మహారాష్ట్రలో బలహీనమైన ప్రభుత్వం ఉండటం వల్లనే ఈ విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకోవడం లేదు ' అని సంజయ్ రౌత్ చెప్పారు.

## గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

**మహాదేవపూర్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** రక్తహీనతను నివారించడం ద్వారా మాతృ మరణాలను తగ్గించవచ్చునని, గర్భంలో బిడ్డ పెరుగుతున్న సమయంలో గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీపీ బి రాణి బాయ్అన్నారు. దీనివల్ల గర్భంలోని శిశువు ఆరోగ్యకరంగా పెరుగుతారు కానీ చాలా మారుమూల గ్రామాల్లోని మహిళలకు పౌష్టికాహారం లభించడం లేదని



ప్రభుత్వం తన సర్వేలో గుర్తించిందని ఒక్క కొమురం భీం జిల్లాలో 83% గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారని ఆమె అన్నారు. మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి, కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బుధవారం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ లు పంపిణీ చేశారు రక్తహీనత కారణంగా ప్రసవ సమయంలో రక్తం తక్కువగా ఉండి తల్లి బిడ్డలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని రక్తహీనతను నివారించటం ద్వారా మాతృ మరణాలను తగ్గించవచ్చునని అనేక అధ్యయనాలు చెప్తున్నాయని అందులో భాగంగా గర్భిణీలు గర్భంలోని శిశువు రక్షణ కోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిందని ఈ పోషకాహార కిట్ వల్ల గర్భిణులకు విటమిన్లు మినరల్స్ ప్రోటీన్లు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎంపీటీసీ మమత, సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, అంబట్ పల్లి సర్పంచ్ విలాస్ రావు, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ రాజు వైద్య సిబ్బంది గర్భిణీలు పాల్గొన్నారు.



ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తండ్రి ఎన్.ఆర్.ఐ హరీష్ రెడ్డి సహకారంతో ఆదిత్య అనాధ గురుకుల ఆశ్రమంలో షామీర్ పేట్ లో కార్యక్రమాన్ని వారి స్నేహితుడు మాటూరి భరత్ గౌడ్, వార్త రిపోర్టర్ సుంచు శ్రీకాంత్ బాల బాలికలు అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, వంగ భీమ్ రాజు, బింగి నరసింహులు, లకన్ సింగ్.



గొల్లపల్లి మండలం మల్లన్నపేట మల్లికార్జున స్వామి దర్శించుకున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎం. గంగాధర్ దంపతులు. టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ కొండూరు శాంతయ్య శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈవో విక్రం గౌడ్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, కరమండ సుధాకర్.

### డిసెంబర్ 26న
## ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ

**హైదారాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** రాష్ట్రంలో వికలాంగుల పింఛన్ 10 వేలకు పెంచాలని, వికలాంగుల బంధు, భీమా పథకాలు, ఉద్యోగాల భర్తీ,



కుటుంబాలకు ఉచిత విద్యుత్ సమస్యలపై డిసెంబర్ 26న ఇందిరాపార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ విజ్ఞప్తి. పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కుమార్, స్టేషన్ ఘనపూర్ మండల ఉపాధ్యక్షులు రడపాక యాదగిరి, శివునిపల్లి గ్రామ అధ్యక్షులు పాలకుర్తి విశ్వనాథం, జనగామ పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్, ఎండి అన్వర్, యాదగిరి.




ఎం.సి.హెచ్. హాస్పిటల్ లో ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ముఖ్యఅతిథిగా డిఎంహెచ్వో డాక్టర్ డాక్టర్ మహేందర్, డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, డాక్టర్ శంకర్, సెలెస్టినా సిస్టర్ కాజా, టీఎన్జీవో నాయకులు, స్టాఫ్ సిబ్బంది. అందరూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్న
# బీజేపీపై ప్రత్యక్ష యుద్ధమే

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** ఎనిమిది ఏండ్లుగా దేశాన్ని పాలిస్తూ మాదిగలకు ఇచ్చిన మాటను నెరవేర్చకుండా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పై ప్రత్యక్ష యుద్ధానికి మాదిగ సమాజం సిద్ధం కావాలని, పాలకులకు చిత్తశుద్ధి ఉంటే నడుస్తున్న ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని ఆ దిశగా తమ చిత్తశుద్ధిని నిలుపుకోకపోతే మాదిగల యుద్ధాన్ని తీవ్రతరం చేస్తామని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ హెచ్చరించారు. జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాస్థాయి మహాదీక్షను చేపట్టారు. ఎం ఎస్ పి జనగామ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ అధ్యక్షత వహించగా మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం 28 ఏండ్లుగా మాదిగ జాతి అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. కానీ పాలకులకు చిత్తశుద్ధి, నైతిక నిబద్ధత లేని కారణంగా వర్గీకరణ జరగడం లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణను మేనిఫెస్టోలో చేర్చుకొని అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పరిష్కారం చేస్తామన్న బీజేపీ నమ్మించి మోసం చేసిందని అన్నారు. నమ్మిన వాళ్లకు మోసం చేయడం బీజేపీ సహజ నైజం అని అన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీజేపీ నిర్లక్ష్యం మాదిగ జాతికి శాపంగా మారిందని ,బీజేపీ మెడలు వంచేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి మోసం చేస్తుంటే ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష కాంగ్రెస్, రాష్ట్రంలోని అధికార టిఆర్ఎస్ మౌనం వహిస్తూ ద్రోహం చేశాయని పార్లమెంటులో అనేక సమస్యల మీద మాట్లాడుతున్నవారు, అనుకూలమంటూనే మాదిగ జాతి చిరకాల ఆకాంక్షను పరిష్కరించడంలో చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పార్లమెంట్లో గొంతు ఎత్తాలని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా పార్టీల నేతలను మాదిగ వాడలకు రానీయకుండా తరిమికొడతామని హెచ్చరించారు. మా ఆందోళనలు తీవ్రతరం కాకుంటే ముందే ప్రభుత్వాలు స్పందించాలని లేకపోతే వారిపై రాజకీయంగానే తిరుగుబాటు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా కో-ఇంచార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎస్పి జనగామ మండల ఇన్చార్జ్ నిర్మాల భాస్కర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇనుముల అనిల్



మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ బిరు నాగేష్, ఎంఎస్పి సీనియర్ నాయకులు వివిధ మండలాల ఇన్చార్జిలు నలిమెల నాగరాజు మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, చాడ ఏలియా మాదిగ, ఆరూరి శ్రీనివాస్ మాదిగ, కొమగల కృష్ణ మాదిగ, పడమటింటి నరసింహ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నేతలు కళ్యాణం రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు తిప్పారపు బాలయ్య, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, నాయకులు అల్వాల రాజేష్ మాదిగ, గద్దం సోమరాజు, కాలకుంట్ల శ్యామ్ మాదిగ యాదగిరి బక్కయ్య చంద్రమౌళి, తిప్పారపు లక్ష్మి పత్తి సిద్ధిరాములు కొంగరి రాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, పింఛన్లు జారి చేయండి సిపిఐ

**హుస్నాబాద్ 21 డిసెంబర్ (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం వ్యాపితంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రెవెన్యూ కార్యాలయం ముందు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపే మల్లేశ్ ఆధ్వర్యంలో పలువురు సిపిఐ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులతో కలిసి తహశీల్దార్ గేటు ముందు గంటకు పైగా బెటాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేకపోవడం, వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్లు,అర్హులందరికీ పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం లాంటి అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, స్వంత ఇంటి ఖాళీ స్థలం ఉన్నవారికి 5 లక్షలు ఇస్తానని చెప్పి ఇప్పుడు మల్లి 3 లక్షలు ఇస్తానని అనడం ముఖ్యమంత్రికి తగదన్నారు. ఖాళీ స్థలాలు ఉన్నవారికి పెరిగిన ధరలను అనుసరించి డబుల్ బెడ్ రూం ఇండ్లకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు గడిపె మల్లేశ్ విలేకరులకు తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కుటుంబ సభ్యుల పేర్లు సవరణలు మార్పులు చేర్పులు చేసి అర్హులకు ఆసరా, 57ఏండ్లు నిండిన, వితంతువు, ఒంటరి మహిళ, వికలాంగులు, నేత, గీత, చేనేత, బీడి కార్మికులకు పింఛన్లు దళితులందరికి దళిత బంధు పథకం మంజూరి చేసి, హుస్నాబాద్ పట్టణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ అనంతరం డి ఏ వో బిక్షపతికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,ఎగ్గోజు సుదర్శన్ చారి,భారత జాతీయ మహిళా



సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజు కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షురాలు ఏలూరి స్వాతి, మహిళ సమాఖ్య పట్టణ నాయకురాల్లు పొగుల నవ్య, పెద్ది నిర్మల, రాయిళ్ల శోభ, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పోదిల కుమారస్వామి, మౌటం బాలయ్య,ఇంద్రాల మల్లయ్య, కవ్వ దేవేందర్ రెడ్డి, వంగోజు బాస్కరా చారి, పూదరి రఘుపతి, దుద్దేడ రాజయ్య పాల్గొన్నారు.

## సంఘ నేతకు సముచిత గౌరవం

### టిటియు రాష్ట్ర బాధ్యులుగా గాదె నియామకం

**ధర్మపురి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక, మండల కేంద్రానికి చెందిన గాదె శ్రీనివాస్ నియమితులైనారు. శ్రీనివాస్ ధర్మపురి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మెనాల గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో మాస్టారు గడించిన అనుభవం దృష్ట్యా, అలాగే ఉపాధ్యాయులతో ఆయనకు గల సత్సంబంధాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు మరింత సేవచేయడానికి గాదె శ్రీనివాస్ ను తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏరుకొండ నరసింహస్వామిలు నియమిస్తూ ఉత్తర్వులు జారీ



చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాదె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) సంఘ విస్తరణకు, అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. తమ నియామకానికి సహకరించిన తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎడుమల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీదీప్ ల గాదె శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియ జేశారు. టి టి యు జిల్లా మండల బాధ్యులు, సభ్యులు, వివిధ స్థాయిల నాయకులు శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం ప్రకటించి, గాదెను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, చింతకింది అరుణ, భానాల వెంకటేశ్వర్లు, చల్లోజు మల్లేశం, గోలనుకొండ నాగరాజు, ఉదరి వెంకటాద్రి, జమిలా సింగరయ్య, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెక్కులు పంపిణీ

**చిగురుమామిడి డిసెంబర్ 21 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ ట్రస్ట్ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా 10 మంది విద్యార్థులుకు స్కాలర్షిప్ చెక్కులు పంపిణీ చేసినా ఆ సంస్థ ప్రతినిధి కేతిరెడ్డీ ప్రశాంత్ రెడ్డి, స్కూల్ చైర్మన్ ఎండీ ఉస్మాన్, స్కూల్ హెచ్ఎం లక్ష్మణ్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు కె. సాయినాథ్, బి. వరలక్ష్మి, ఎం. సృజన, కె. మేఘన, జె. రుచిత, జె. సాకేత్, జె. రిషికంత్, ఎండి. ఆఫ్రీన్, పి. సింధు, సిహెచ్. వినయ్. 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది.



### పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్
## కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలోని చరిత్ర కలిగిన ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు.



బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రెస్టన్ కరెస్పాండంట్ బక్క ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన వేడుకలు వైభవంగా నిర్వహించారు. నేనే మార్గం సత్యం జీవం అన్న యేసుక్రీస్తు బోధలోని సందేశాన్ని అందరు అవగతం చేసుకోవాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అన్నారు. ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఈ క్రమంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు.జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఫోన్ ద్వారా క్రిస్మస్ శుభాకాంక్షలు, సందేశం అందించారు. స్పీకర్ గా డాక్టర్ సభాపతి, గిడియోన్ బక్క ఏలీయా, కె.సంజీవ్ కుమార్, మోజస్ తదితరులు పాల్గొన్నారు. 50 మంది పాస్టర్లకు బక్క ప్రవీణ్ దుస్తులు,రవాణా ఖర్చులు కుటుంబ పక్షాన అందజేయడం పట్ల పాస్టర్లు ధన్యవాదాలు తెలిపారు.

## అలరించిన గౌతమ ఆశ్రమ పాఠశాల
## ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని గౌతమ ఆశ్రమ పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు బుధవారం



నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 100 పై చిలుకు గణిత అంశాలపై ప్రదర్శన లో ఉంచారు. విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలను ఆహుతులు ఆసాంతం పరిశీలించి విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిణి గాయత్రి , డిసిఈబి సెక్రెటరీ మురళి మనోహరాచారి పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు .విద్యార్థులకు ప్రదర్శనలకు ఆలోచనలను రేకెత్తించడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని, నిర్వహించిన విద్యార్థులను, యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ కైలాసం, డైరెక్టర్ కైలాసం, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బద్రి శ్రీనివాస్, శిరీష, దుర్గా ప్రసన్న, కళ్యాణి, శ్రీనివాస్ పలువురు పేరెంట్స్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## టిటిడి నిధుల మంజూరు

### దేవాలయాన్ని పరిశీలించిన టిటిడి ఆఫీసర్ డాక్టర్ డాక్టర్ రామ్నాథన్

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21 (ప్రజామంటలు): మండలంలోని అమ్మక పేట, వర్షా కొండ, కోమటి కొండాపూర్, యామాపూర్, గ్రామాలలో టీటీడీ దేవస్థానం నిధుల నుంచి మంజూరైన దేవాలయములను టిటిడి ఆఫీసర్ డాక్టర్ రామ్నాథన్



పరిశీలించి నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజా ల భీమేశ్వరి మరియు సర్పంచులు దివ్యవాణి, దొంతుల శ్యామల,కొప్పెల శ్రీనివాస్, తలారి మనిషా, ఎంపీటీసీలు పోనకంటి చిన్న వెంకట్,జలేష్, వివేకవర్ధిని, నాయకులు జగన్ రావు, దొంతల తుకారం మామిడి సురేష్ రెడ్డి, జగదీష్ , రఘు పతి రెడ్డి, సతీష్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, దోమకొండ చిన రాజన్న, జోగ ధనంజయ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో యూత్ సభ్యుల చేయుత

**తరిగొప్పుల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** ఇటీవల అక్కరాజుపల్లి చెందిన మాచర్ల వెంకటయ్య అనారోగ్యంతో చనిపోగా, వారి కుటుంబాన్ని



పరామర్శించి రెయిన్బో యూత్ అసోసియేషన్ తరుపున 25 కెజిల బియ్యం మరియు వంట సామాగ్రి ఇచ్చిన యూత్ అధ్యక్షుడు జొన్నగొని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం రాజు, కోఆర్డినేటర్ అనూప్. పాల్గొన్న యూత్ సభ్యులు రవి, హరి ప్రసాద్, అక్తర్, సాంబరాజు

## కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సికింద్రాబాద్, డిసెంబర్ 21 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఆద్వర్యంలో బుధవారం సిటీలోని బోరబండ జ్యోతినగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( బాలజ్యోతి స్కూల్)లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి




విశేష స్పందన లభించింది. నారాయణ మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, పీడియాట్రిక్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ వైద్య నిపుణులు ఈసందర్భంగా 565 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులను అందచేశారు. డయాబెటిస్, హిమాగ్లోబిన్, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అలాగే ఫార్మసి కాలేజీ కి చెందిన 63 మంది స్టూడెంట్స్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గూడూరు గంగుభాయిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడా

**మెట్ పల్లి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని అనారోగ్యం తో ఉన్న వెల్లుల్ల మాజీ సర్పంచ్ కీ.శే. గూడూరు గంగారాం సతీమణి గంగుభాయి ని బుధవారం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మణికంఠ రెడ్డి, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి చెన్న విశ్వనాథం, తదితరులు పరామర్శించారు.





మెట్ పల్లి అయ్యప్ప ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఆర్డీవో వినోద్ కుమార్. అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.

## దూదేకుల సమస్యలు పరిష్కారం కోసం వినతి

**బీసీ కమిషన్ చైర్మన్ వకులభరణంకు విజ్ఞప్తి**

**జమ్మికుంట డిసెంబర్ 21 (ప్రజామంటలు):** హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయం లో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ శుకురోద్దీన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, రాష్ట్ర బీసీ కమిషన్ అధ్యక్షులు వకుళ భరణం కృష్ణ మోహన రావు ని కలసి వినతి పత్రం ఇవ్వటం



జరిగింది. ముఖ్యంగా దూదేకుల కులాన్ని బీసీ -బి నుండి బీసీ -ఏ లోకి మార్చాలని,అలాగే మా కులానికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి దానికి ప్రత్యేక నిధి ని ఏర్పాటు చేయాలనీ, రాజకీయంగా మా కులస్థులకు పదవుల్లో అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వటం జరిగింది. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ భాషీర్, కాజమియా ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయండి లేదా

# ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వండి

**నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంచుతాం సీపీఐ**

**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రామండ్ల పెల్లి యుగేందర్ డిమాండ్**

**హుజూరాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకునేందుకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని లేదా ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రామండ్లపెల్లి యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం హుజూరాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుగేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడంలో విఫలం చెందిందని మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడే అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రకటించి ఇవ్వకపోవడం, నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మూడు లక్షలతో ఇంటి నిర్మాణం చేసుకోలేని పేదలు ఉన్నారని, మూడు లక్షలు కాదు ఐదు లక్షలు ఇవ్వాలని యుగేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈ నియోజకవర్గంలో ఇచ్చినప్పటికీ ఇంకా కొంత మందికి దళితులకు దళిత బంధు పథకం ఇవ్వలేదని ఏడాది గడిచినా ఇప్పటి వరకు కూడా అందరికీ ఇవ్వకపోవడంతో దళితులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అందరికీ దళిత బంధు ఇవ్వాల్సిందేనని యుగేందర్ డిమాండ్ చేశారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని పూర్తిగా మాఫీ చేయకపోవడం పట్ల రైతుల్లో తీవ్ర నిరాశ స్పృహలు నెలకొన్నాయని లక్ష రూపాయలు రుణమాఫీ తక్షణమే చేయాలని, అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతువులు అనేకమంది ఉన్నప్పటికీ వారందరినీ గుర్తించి వారికి పెన్షన్లు ఇవ్వాలని, ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ



భృతి ఇస్తామని ప్రకటించి నేటికీ ఇవ్వకపోవడంతో అనేకమంది నిరుద్యోగ యువత పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి లేదా నిరుద్యోగ భృతి నైనా ఇవ్వాలని, ప్రభుత్వ విద్యను పటిష్ట పరచాలని వైద్య విధానంలో మార్పులు తీసుకొస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలందరికీ వైద్యం అందించాలని యుగేందర్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ హుజురాబాద్ మండల కార్యదర్శి గోవిందుల రవి, హుజురాబాద్ పట్టణ కార్యదర్శి వేముల చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్,వరుణ్ తేజ్, అరుణ్, రోహిత్ సీపీఐ నాయకులు అనిశెట్టి చంద్రయ్య, గరిగే రాములు, దుర్గయ్య, సారయ్య, బయిరం రాధ, సంధ్య, రాజామణి, రామ, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి

# ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** మన ఊరు – మనబడి కార్యక్రమంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ బుధవారం జనగామ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు మనబడి నోడల్ ఆఫీసర్స్, ఇంజనీరింగ్ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టబడే పాఠశాలల సుందరీ కరణ పనులు కిచెన్ షెడ్, గార్డెన్, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్, బ్లాక్ బోర్డ్స్, డైనింగ్ హాల్స్, పెయింటింగ్స్, తదితర (12) రకాల పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు (176) స్కూళ్లలో పనులు ప్రారంభించి (62) స్కూళ్లలో దాదాపుగా పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. మూడవ విడతలో (25) స్కూళ్లను మెడల్ స్కూల్స్ గా గుర్తించామని వాటి పనులను 30వ తేదీలోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఇంకా టెండర్ పూర్తికానివి (8) పాఠశాలలు ఉన్నాయని వాటికి సంబంధించిన చర్యలు వెంటనే తీసుకుని టెండర్స్ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు పాఠశాలల్లో పెయింటింగ్ వర్క్స్ తో పాటు సైన్ బోర్డ్స్ పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలోని మండలాల వారీగా మన ఊరు మన బడిలో ఎంపిక కాబడిన పాఠశాలలో జరుగుతున్న పనుల నివేదిక వెంట వెంటనే తనకు పంపాలని, పనుల్లో జాప్యం లేకుండా



సంబంధిత నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమీక్షా సమావేశంలో డిఈఓ కె. రాము పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, ఈడిఎం. దుర్గా రావు, టీఎస్ డబ్ల్యూ నుండి ప్రకాష్, డిఈలు, ఏఈ, లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్ని అంటిన బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**

**హుజూరాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** హుజూరాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా బుధవారం అంబరాన్ని అంటిన సంబరాలు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 38 వ జన్మదినం సందర్బంగా నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం రాత్రి నుంచి హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలు, మండల కేంద్రాలతో పాటు గ్రామ గ్రామాన హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు, తోరణాలతో గులాబీమయం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో డీజే ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పాటలతో హోరెత్తించారు... హైదరాబాద్ లో సీఎం కె.సి.ఆర్, మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ల ఆశీర్వచనం తీసుకొని హుజూరాబాద్ కు వచ్చిన కౌశిక్ రెడ్డి కి పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గం లోని పలు గ్రామాలతో పాటు బి ఆర్ ఎస్ కార్యాలయంలో జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కౌశిక్ 10 వేల ముందికి అన్నదానం చేశారు. కాగా తిరుమల, తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన అర్చకులు వేద మంత్రాలతో శాలువా కప్పి కౌశిక్ రెడ్డి ని ఆశీర్వదించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా పలువురు రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక



శ్రీనివాస్, రాజేశ్వరరావ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, దొంత రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్స సంస్థకు టైమ్స్ ఆఫ్ ఇండియా జాతీయ హెల్మెట్ సేఫ్టీ అవార్డు

**సికింద్రాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** అప్స స్వచ్ఛంద సంస్థకు టైమ్స్ అఫ్ ఇండియా జాతీయ హెల్మెట్ సేఫ్టీ అవార్డు–2022 ను ప్రకటించింది. ఈమేరకు విశాఖపట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో టైమ్స్ గ్రూప్స్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చీఫ్ ఆఫీసర్ చేతుల మీదుగా అప్స ప్రతినిధులు ప్రవీణ్ హజారే, బొట్టు ప్రవీణ్ లు ఈ అవార్డును అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అప్స సంస్థ బస్తీలు, పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు, హెల్మెట్ సేఫ్టీ లపై ప్రజలకు అవగాహన కల్పించారని టైమ్స్ సంస్థ ప్రతినిధులు అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన టైమ్స్ స్కోప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చీఫ్ అధికారి అమరేందర్ మాట్లాడుతూ.... భారత దేశంలో ప్రతి గంటకు 18 మంది రోడ్డు ప్రమాదాల వలన మృతి చెందుతున్నారని, అతివేగంతో పాటు హెల్మెట్ ధరించకపోవడం వలన చాలా మంది అర్ధాంతరంగా చనిపోతున్నారని పేర్కొన్నారు. నాసిరకం, తక్కువ ధరవి కాకుండా, ప్రభుత్వం ఆమోదించిన హెల్మెట్ లనే వాడాలని కోరారు. హెల్మెట్ లేనిది వాహనం నడపకూడదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 32 స్వచ్ఛంద సంస్థలు రోడ్డు సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించగా ఇందులో చక్కని ఫెరాఫర్మెన్స్ చేసిన అప్స



ప్రతినిధులు, టీమ్ సభ్యులు అభినందనీయులని అన్నారు. టైమ్స్ గ్రూప్ నేషనల్ హెల్మెట్ సేఫ్టీ అవార్డు 2022 ను అప్స సంస్థ తరపున అందుకున్న ప్రవీణ్ హజారే, బొట్టు ప్రవీణ్ లను పలువురు అభినందించారు.

## క్రిస్మస్ వేడుకలకు హైదరాబాద్‌కు తరలిన క్రైస్తవ నాయకులు

**ధర్మపురి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవ నాయకులు పాస్టర్లు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పాస్టర్లు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ వేడుకలకు ఆహ్వాన పత్రిక అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసీఆర్ కు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని నాయకులను కృతజ్ఞతలు తెలిపారు. మహేష్, శాంతి కుమార్, డేవిడ్, సుధాకర్, శ్రీనివాస్, బిన్వార్, రవి, ఇమ్మానియేల్, దేవవరం, విశ్వాస్ రెడ్డి, హన్నా తో పాటు వందమంది పాస్టర్లు తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

## చోరికి పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**హుస్నాబాద్ 21 డిసెంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ మరియు కోహెడ మండలాల్లో మోటార్ సైకిల్ పై తిరుగుతూ ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్న ముగ్గురు నిందితులను ఈరోజు



మధ్యాహ్నం హుస్నాబాద్ బస్ స్టాండ్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. నిందితుల నుండి 16 గ్రాముల బంగారం, 11 తులాల వెండి మరియు 500/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు...**

1. బైరప్పగాని హరీష్ సిరివరం గ్రామం, లేపాక్షి మండలం, సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 2. సూర రాజు హుస్నాబాద్ మండలం, సిద్ధిపేట జిల్లా, 3. కోనేటి నరేష్ గ్రామం: హుస్నాబాద్ మండలం, సిద్ధిపేట జిల్లా ఇట్టి నేరస్తులల్లో బైరప్పగాని హరీష్ మరియు సూర రాజు అనువారు గతంలో వివిధ దొంగతనాల కేసుల్లో అరెస్ట్ కాబడి, జైలు కి వెళ్లిరావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ కిరణ్, హుస్నాబాద్ ఎస్సై శ్రీధర్, కానిస్టేబుల్స్ యాదగిరి, నరేష్ మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు మూడు లక్షల లోను ఇవ్వాలి

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని రెండో విడత బాణాపురం హైదరాబాదు రోడ్డు ఇందిరమ్మ ఇండ్లు 2008లో ఇచ్చిన కానీ అసంపూర్తిగా ఉన్నవని, డబల్ బెడ్ రూమ్ స్కీం కింద మూడు లక్షల



రూపాయలు ఇవ్వాలని జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి అన్నారు. జనగాం పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమావేశం బూడిద అంజమ్మ అధ్యక్ష వహించగా జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ సభ్యులు పల్లె లలిత శాఖ కార్యదర్శి చీర రజిత నాయకులు దూసరి నాగరాజు, సాంబరాజు ప్రశాంత్, యాదలక్ష్మి సరిత, స్వప్న మల్లేష్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్ భగవత్ కథా యజ్ఞంలో మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** హైదరాబాద్ గోషామహాల్



పోలీస్ గ్రౌండ్ లో శ్రీ గోకుల్ ధామ్ భగవత్ కథాచార్య రమేశ్ భాయిజా ఓజా జీ నిర్వహించిన శ్రీమద్ భగవత్ కథా జ్ఞాన యజ్ఞం కార్యక్రమాన్ని బుధవారం మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా యజ్ఞం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు స్వామిజీ ఆశీస్సులు అందచేశారు.

## బీజేపీలో చేరిన బీ.ఆర్.ఎస్. నాయకులు

### కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి మర్రి

**సికింద్రాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం పద్మారావునగర్ కు చెందిన బీ.ఆర్.ఎస్. నాయకులు, మాజీ ఎమ్మార్పీఎస్ మాజీ



అధ్యక్షుడు కొత్తూరు సురేశ్ బుధవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. సురేశ్ తో పాటు ఆయన మద్దతు దారులు అభిషేక్, వినయ్, సాయి, ఆకాశ్, వినోద్, స్వామి, అజయ్ మెడలో కాషాయ కండువా కప్పిన శశిధర్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సురేశ్ మాట్లాడుతూ...బీ.ఆర్.ఎస్. పార్టీపై ప్రజల్లో పూర్తిగా విశ్వాసం పోయిందని, ఒక్క బీజేపీ తోనే దళితులకు న్యాయం జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటి సత్యనారాయణ, వంశీ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### అధికారులను, సంఘాన్ని

## అప్రతిష్టపాలు చేసే కుట్ర

### వైరల్ చేసింది మా మాజీ సభ్యుడే

### స్వామిల్, టింబర్ డిపో అసిసియేషన్ అధ్యక్షులు వెంకటనర్సింగరావు

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫారెస్ట్ అధికారుల వీడియోలో వాస్తవం వేరని ప్రైవేటు వ్యక్తి ఇంట్లో జరిగిన కార్యక్రమాన్ని మా మాజీ సభ్యుడు సోషల్ మీడియాలో వైరల్ చేశాడని జగిత్యాల స్వామిల్, టింబర్ డిపో ఓనర్స్ అసిసియేషన్ అధ్యక్షులు వెంకటనర్సింగరావు,



కార్యదర్శి ప్రవీణ్ లు పేర్కొన్నారు. బుదవారం విడుదల చేసిన ప్రకటనలో మెటపెల్లి కి చెందిన ఒక మిత్రుడు ఇంట్లో జరిగిన కార్యక్రమానంతరం జరిగిన పార్టీకి ఇద్దరు ఫారెస్ట్ అధికారులు హాజరయ్యారన్నారు. అయితే అధికారులను, అసోసియేషన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు మా మాజీ సభ్యుడు చేసిన కుట్రలో భాగమే షోషల్ మీడియాలో వైరల్ కు కారణమైందన్నారు. ఎఫ్.ఆర్.ఓ. మహిళా అధికారి అని చూడకుండా వ్యక్తిగత కోపంతో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వారు అన్నారు. ఫారెస్ట్ అధికారులకు మాకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని, డబ్బులపై ఎప్పుడు అధికారులు డిమాండ్ చేయలేదని వారన్నారు. మా అసోసియేషన్ ద్వారా ప్రకటిస్తున్న వాస్తవ విషయమని అధికారులను, అసోసియేషన్ ను అప్రతిష్ట పాలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొంటామని జగిత్యాల స్వామిల్, టింబర్ డిపో ఓనర్స్ అసిసియేషన్ అధ్యక్షులు వెంకటనర్సింగరావు, కార్యదర్శి ప్రవీణ్ లు పేర్కొన్నారు.

## ఆగ్రాలో అంతర్జాతీయ వలసల సమావేశం

### జగిత్యాల జిల్లా ప్రవాసి నాయకులకు ఆహ్వానం

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** అంతర్జాతీయ వలసలపై చురుకుగా పనిచేస్తున్న భారత్, నేపాల్ దేశాలలోని బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనుబంధ సంఘాల ప్రతినిధులతో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా లో రెండు రోజుల సమావేశం జరుగనున్నది. ఈనెల 22, 23 తేదీలలో జరిగే ఈ సమావేశానికి తెలంగాణ నుండి ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి



సయిండ్ల రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా దమ్మన్నపేట మాజీ సర్పంచ్ మిల్కూరి చంద్రయ్య లు హాజరవుతున్నారు. వలస కార్మికుల హక్కులను నిలబెట్టుకోవడం (రక్షించుకోవడం) కోసం ప్రభుత్వ జోక్యాలు – కార్మిక సంఘాల ప్రమేయం అనే అంశంపై చర్చ జరుగుతుంది. గల్ఫ్ వలసలు, సమస్యలు, పరిష్కారాలు – ప్రభుత్వాల బాధ్యత, ఈ క్రమంలో కార్మిక సంఘాలు ఏ విధంగా సహాయపడవచ్చు అనే కోణంలో భారత్, నేపాల్ ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకుంటారు. సయిండ్ల రాజిరెడ్డి 94400 88177.

## నిరుపేద ఇండ్లకు సిపిఐ అండ

**ఎల్కతుర్తి డిసెంబర్ 21 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సూరారం గ్రామ శివారులో వేసిన ఇళ్ల స్థలాలకు సిపిఐ పార్టీ



ఎల్లకాలం అండగా ఉంటుందని ఇండ్ల పట్టాలు ఇచ్చేంతవరకు ప్రభుత్వం వెంబడే ఉండి నడుస్తామన్నా సిపిఐ పార్టీ అధికారులు భూ పట్టాలు అందించే వరకు పోరాటం ఆగదు అన్న సిపిఐ నాయకులు దీనికి అధికారికంగా రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు అధ్యక్షతన ప్రమాణికం చేయడం జరిగినది ఇందులో తక్కలపల్లి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ పోతరాజు సారయ్య, ఎక్స్ ఎమ్మెల్యే సభ్యులు కర్రి బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఊట్కూరి రాములు, శనిగరపు రాజకుమార్, మర్రి శ్రీనివాస్ తదితర సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం ముసుగులో హక్కుల ఉల్లంఘనలు

### ప్రజా సమస్యలపై పోరాడమే కమ్యూనిస్టుల లక్ష్యం

### గవర్నర్ల వ్యవస్థ రద్దుకై 29 న ధర్నాలు

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి

**జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజామంటలు):** దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని, ప్రజాస్వామ్యం ముసుగులో పౌరుల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని సి.పి.ఐ. జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ పౌర హక్కులను హరించివేస్తున్నారన్నారు. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మైనార్టీలపై దాడులకు పాల్పడుతూ మతోన్మాదాన్ని విస్తరిస్తోందన్నారు. మరో వైపు ప్రభుత్వాలను పడగొడుతున్నారని ఇప్పటికే దేశంలో 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టారన్నారు. ఇప్పుడు ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పడిందన్నారు. ఈ మధ్య జరిగిన ఎమ్మెల్యేల కొనుగోళ్లు వందకోట్ల బేరంతో ప్రజాస్వామ్యం ఎటుపోతోందని చాడ ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్వలాభేక్షతో ప్రజాస్వామికులు కనుమారుగౌతు ప్రజాభక్షకులు, రియల్ వ్యాపారులు తెరమీద కొచ్చారన్నారు. విద్య, వైద్యం వ్యాపారమైందని ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఇటీవలి నేరాలపై జరిగిన సర్వేలో 5 వేల 9 వందల 7 మంది మాజీ, ప్రజెంట్ ఎమ్మెల్యేలు, ఎంపీలపై కేంద్రం క్రిమినల్ కేసులు పెట్టిందన్నారు. కేవలం క్రిమినల్ కేసుల్లో కొన్ని హత్యా యత్నం తోపాటు రేపు కేసులు నమోదు చేశారన్నారు. ఐటీ, ఈడి దాడులతో భయాందోళనకు గురిచేస్తూ ప్రతిపక్షములో ఉంటే నేరస్తుడు, బీజేపీలో చేరితే పవిత్రుడు అనే విధానం అమలుచేస్తున్నారన్నారు. ఇందుకు ఉదాహరణగా టిడిపి కి చెందిన రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి, సీఎం రమేషులపై బీజేపీలో చేరగానే దాడులు అగిపోయాయన్నారు. అలాగే గవర్నర్లను బిజెపి ఏజంట్లుగా మార్చి ప్రభుత్వాలను పడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్తో ఈ నెల 29 న అన్ని కలెక్టరేట్ల ఎదుట నిరసన ప్రదర్శనలు పిలుపునిచ్చామని అందులో భాగంగా రాష్ట్ర సమస్యలను చేర్చుతున్నామన్నారు. దేశంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయని స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడుస్తున్నా స్వతంత్ర ఫలాలు దేశ ప్రజలకు అందడం లేదన్నారు. ఈ ఏడాది అజాధికా అమృత్ మహోత్సవ్ జరుపుకొంటున్నా నూటికి యాభై మంది పౌరులు పేదరికంలో సరైన సౌకర్యాలు, వసతులు లేక




సతమతమవుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడటం కమ్యూనిస్టుల నిరంతర లక్ష్యమని వెంకటరెడ్డి చెప్పారు. అంబేద్కర్ అందించిన ప్రాథమిక హక్కులు కూడా లభించని పరిస్థితి ఏర్పడిందని అందుకే సీపీఐ జాతీయ మహా సభ పేదల కోసం కూడు, గూడు, గుడ్డ, వైద్యం కల్పించేందుకు పోరాటాలపై తీర్మానం చేసిందన్నారు. రాష్ట్ర సమస్యలలో ప్రధానంగా ఇండ్ల సమస్యను తీసుకున్నామని వెంకట్ రెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పోయే డబుల్ బెడ్ రూమ్స్ పెండింగులో ఉన్నాయన్నారు. అలాగే స్వంత జాగ ఉంటే 3 లక్షలు ఇవ్వడం కాదని 5 లక్షలకు పెంచి ఇస్తే అర్థం ఉంటుందన్నారు. 2014 కటాఫ్ తో ఎందరో నిరుపేదలు ఆసరా పెన్షన్ కు అర్హత కోల్పోయారని రెలాక్సేషన్ కల్పించి నిరుపేదలకు పెన్షన్ పొందే సదుపాయం కల్పించాలని సీఎం కెసిఆర్ ను కోరారు. రాజకీయ ఎత్తుగడలో పొత్తులువుంటాయని రాష్ట్రంలోనూ పోరాటం పోరాటమే పొత్తులు పొత్తులే నాని చాడ వెంకట్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సహాయ కార్యదర్శి భూమేశ్వర్, బిసి నాయకులు శ్రీనివాస్, బీడీ సంఘ నాయకులు దేవదాస్, ప్రకాష్ లు ఉన్నారు.

## పెంబర్తిలో కొత్త శాసనం

### జూలై 12 న కళాకారులకు పట్టం కట్టిన చాళుక్యులు

### చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** నర్తకులను, గాయకులను ఎలా గౌరవించుకోవాలో తెలిపే శాసనం ఇటీవల వెలుగు చూసింది. జనగామ జిల్లా కు చెందిన పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తన క్షేత్ర పర్యటనలో తెలంగాణలోని జనగామ జిల్లా, పెంబర్తి గ్రామం వెలుపల ఉన్న కంబాల చెరువు కట్ట దిగువన ముళ్ళ పొదల్లో గుర్తించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శాసనంను అచ్చు తీసేందుకు తోడ్పడ్డారు. శాసనమును శుభ్రం చేసి, సున్నం వేసి ఆ ఫోటోలను మునిరత్నంకి పంపగా కొత్త విషయాలు తెలిశాయి. ఇది కన్నడ భాష అక్షరాలలో మూడు వైపులా చెక్కబడి ఉంది. శాసనం పై భాగంలో శివ లింగం, వీర భద్రుడు, మహిషా సుర మర్ధిని, వినాయకుడు శిల్పాలు ఉన్నాయి. శాసనం పూర్తి పై భాగంలో తామర పువ్వును చెక్కారు.

**శాసనం వివరాలు:**

కళ్యాణి చాళుక్య రాజు సత్యాశ్రయుని కాలంలో "శక 917, జయ, శ్రావణ, సు 1 " అనగా 995 సిఇ జూలై 12న వేయబడింది. అంతర్నిర్మిత. నర్తకి మరియు గాయకులకు 1 మత్తర్ భూమిని బహుమతిగా అందించినట్లు తెలిపింది. రాజు యొక్క సేనాధిపతి అయిన చట్టప్పయ్యచే అస్థేశ్వర (అప్పేశ్వర) ఆలయంలో పర్వాన్ని జరుపుకోవడానికి 10 కులాల విత్తనాలు విత్తే సామర్థ్యం గల పన్నాస భూమిని కూడా మంజూరు చేసింది. ఈ శాసనం ద్వారా పూర్వం ఇక్కడ అప్పేశ్వర ఆలయం ఉండేదని, అనంతర కాలంలో ఆలయం కూలిపోగ మిగిలిన ఆలయ స్థంబాల కారణంగా "కంభాల చెరువు "అని పేరు వచ్చింది. సత్యాశ్రయుని పాలన కాలం 997-1008 గా చరిత్రలో ఇప్పటి వరకు నమోదైంది పెంబర్తి శాసనం అతని పాలనా కాలాన్ని రెండేళ్లు ముందుకు జరిపింది. కళాకారులకు బహుమతులివ్వడం తెలిసిందే. కానీ



వారికి భూమిని దానం చేయడం ఈ శాసనం ద్వారా తెలుస్తోంది. జూలై 12 ను కళాకారుల దినోత్సవంగా ప్రకటించుకోవడానికి ఈ శాసనం దోహదపడుతుంది. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికే గాయకులను, పేరిణి కళాకారులను విశేషముగా గౌరవించుకుంటున్నది. సమస్త కళలను, కళాకారులను ఒక వేదిక పైకి తెచ్చేందుకు జూలై 12 ను కళాకారుల దినోత్సవంగా ప్రకటించాలి. ఈ శాసనంను వేదికపై నిలబెట్టాలని రత్నాకర్ రెడ్డి కోరారు.

### వన్ బూత్ ఫైవ్ యూత్ అనే నినాదంతో

## యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకెళ్లాలి

### రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి

**భీమదేవరపల్లి/ హుస్నాబాద్ డిసెంబర్ 21 (ప్రజామంటలు):** అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. అంతకుముందు సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె శ్రీ రంగనాథ్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ, హుస్నాబాద్ నియోజక వర్గ అధ్యక్షులు బినవేని రాకేష్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ జూడో బూత్ జోడో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వన్ బూత్ ఫైవ్ యూత్ నినాదంతో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పనిచేసిన వారికి పిలిచి పదవులు ఇస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి హుస్నాబాద్ అక్కన్నపేట



కోహెడ మండలాల అధ్యక్షులు బంక చందు జంగపల్లి ఐలయ్య మంద ధర్మయ్య హనుమకొండ సిద్దిపేట కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు చిదురాల సురేష్ మండల సుమన్ బోయిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**హుజురాబాద్ పట్టణంలోని గురు రాఘవేంద్ర టీ స్టాల్ లో స్థానికులతో కలిసి ఛాయ్ తాగుతు పట్టణంలోని స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరిగిద్దే రాజు, దాసరి తిరుపతి యాదవ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.**






### వాల్తేరు వీరయ్యలో

## రవితేజది కీలక పాత్ర

మాస్ మహారాజా రవితేజ ఓ వైపు హీరోగా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే, మరో వైపు మెగాస్టార్ కోసం 'వాల్తేరు వీరయ్య'లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. బాబీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో రవితేజ పోలీస్ అధికారి పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఆయనకు సంబంధించిన టీజర్ గ్లింప్స్ రిలీజ్ కాగా.. దానికి ప్రేక్షకుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. దర్శకుడు బాబీ, రవితేజ క్యారెక్టర్ను పవర్ ఫుల్గా రాసుకున్నట్లు టీజర్తోనే క్లారిటీ ఇచ్చేశాడు. ఇదిలా ఉంటే ఈ సినిమా తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా నిడివి 2గంటల 35 నిమిషాలు ఉండగనుందట. రవితేజ ఈ సినిమాలో కేవలం గెస్ట్ పాత్రలో కనిపించడం లేదన్న క్లారిటీ ఇటీవలే రిలీజైన గ్లింప్స్ చూస్తే తెలుస్తుంది. అయితే రవితేజ ఈ సినిమాలో ఎంత సేపు కనిపించున్నాడు అనే ప్రశ్న ప్రతీ ప్రేక్షకుడి మదిలో మెదులుతుంది. కాగా ఈ సినిమాలో రవితేజ పాత్ర దాదాపు 45నిమిషాలు ఉండనుందట. దాదాపు మల్టీస్టారర్ సినిమాలో ఒక హీరో రన్టైమ్ కూడా కాస్త అటు ఇటుగానే ఉంటుంది. అయితే ఈ సినిమాలో రవితేజ పాత్ర చివర్లో చనిపోతుందని వార్తలు వస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాలంటే సినిమా రిలీజయ్యే వరకు వేచి చూడాల్సిందే. అంతేకాకుండా చిరంజీవి రోల్ మొత్తం రవితేజ పాత్ర చుట్టే తిరుగుతుందట.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై రూపొందిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ మూవీలో చిరంజీవి ఫిషింగ్ యార్డ్ యూనియన్ లీడర్గా కనిపించనున్నాడు. చిరంజీవికి జోడీగా శృతిహాసన్ నటిస్తుంది. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన బాస్ పార్టీ, శ్రీదేవి.. చిరంజీవి పాటలకు విశేష స్పందన వచ్చింది.

## సంక్రాంతికి ఆర్సి-15 నుంచి ఫస్ట్లుక్

రామ్చరణ్ ప్రస్తుతం ఆయన లెజెండరీ దర్శకుడు శంకర్తో 'ఆర్సి15' చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది.



కాగా షూటింగ్ ప్రారంభై నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించిన ఒక్క అప్డేట్ కూడా బయటకు రాలేదు. దాంతో మెగా అభిమానులు చిత్రబృందం పై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. సంక్రాంతి పర్వదినాన రామ్చరణ్ ఫస్ట్లుక్ను రిలీజ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఓ స్పెషల్ గ్లింప్స్ను కూడా చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తుందట. త్వరలోనే మేకర్స్ దీనిపై అధికారిక ప్రకటన ఇవ్వనున్నట్లు సమాచారం. రామ్చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ సినిమాకు సర్కారోడు అనే టైటిల్ను పరిశీలనలో ఉంచారు. రామ్చరణ్కు జోడీగా కియారా అద్వానీ, అంజలి నటిస్తున్నారు. నటుడు సునీల్, దర్శకుడు ఎస్.జే సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్రాజు అత్యంత భారీ బడ్జెట్తో నిర్మిస్తున్నాడు

## వీరసింహారెడ్డిపై భారీగా అంచనాలు

'అఖండ' వంటి భారీ విజయం తర్వాత 'వీరసింహా రెడ్డి'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు నందమూరి బాలకృష్ణ. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'క్రాక్' ఫేం గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. 'క్రాక్' వంటి భారీ విజయం తర్వాత గోపిచంద్ మలినేని, బాలయ్యతో సినిమా చేయనుండటంతో అటు అభిమానుల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సంక్రాంతి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్రబృందం వరుస అప్డేట్లు ప్రకటిస్తూ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ను ప్రకటించారు. ఈ సినిమాలోని 'మా బావ మనోభావాలు' అంటూ సాగే స్పెషల్ సాంగ్ను డిసెంబర్ 24న రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఇప్పటికే రిలీజైన 'జై బాలయ్య', 'సుగుణ సుందరి' పాటలకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమాను మైత్రీ మూవీ సంస్థ నిర్మించింది. బాలయ్య ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేయనున్నాడు. శృతి హాసన్ హీరోయిన్గా నటిస్తున్న ఈ సినిమాలో కన్నడ యాక్టర్ దునియా విజయ్ ప్రతీనాయకుడి పాత్ర పోషించనున్నాడు. కాగా ఈ సినిమాకు పోటీగా రిలీజవుతున్న 'వాల్తేరు వీరయ్య'ను కూడా మైత్రీ సంస్థే నిర్మించింది. ఇన్నేళ్ళ సినీ ఇండస్ట్రీలో మొట్ట మొదటి సారిగా ఒకే బ్యానర్లో తెరకెక్కిన సినిమాలు ఒకటి, రెండు రోజుల గ్యాప్లో రిలీజవడం ఇదే మొదటి సారి. మరీ మైత్రీకి ఈ రెండు సినిమాలు కలిసి వస్తాయో లేదో చూడాలి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com